


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 23 సెప్టెంబర్ 2025 పేజీలు 14


### వరద ముంపు కాలనీలలో

# ఎమ్మెల్యే పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నిన్న కురిసిన భారీ వర్షం కారణంగా వరద ముంపునకు గురైన కాలనీలను సోమవారం మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సందర్శించా రు. హైడ్రా అధికారి చంద్రశేఖర్, ఏఇ సత్య లక్ష్మిలతో కలిసి ఎమ్మెల్యే, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివి జన్‌లోని ఎన్ఎండిసి కాలనీలో పర్య టించారు. రోడ్ నెంబర్లు 3,4 ప్రాంతాల్లో ఇళ్ల లోకి వరదనీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందుల ను ఎదుర్కొవడంతో బాధితులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన ప్రత్యక్షంగా స్థాని కులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలు సుకున్నారు. ఇళ్ల ఎదుట ఎక్కువగా వరద నీరు నిలిచిపోవడం, డ్రైనేజీ వ్యవస్థలో లోపాలు, నీటి ప్రవాహానికి ఏర్పడిన ఆటంకా లను పరిష్కరించాలని ఎమ్మెల్యే, అధికారుల ను ఆదేశించారు. శాశ్వత పరిష్కారంగా డ్రైనేజీ వ్యవస్థను పునర్నిర్మించాల్సిన అవ సరం ఉందన్నారు. వాటర్ ఫ్లో మెరుగు పరిచే విధంగా తగిన ప్రణాళికలు రూపొందించాల ని ఎమ్మెల్యే, సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొ రేటర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏ.కె. మురుగేష్, మండలి చిన్నయాదవ్, బాబురా వు, వెంకటేష్, శ్రీధర్, వైశాలి తదితరులు పాల్గొన్నారు.

### ముస్లిం మైనారిటీలకు

# సీఎం రేవంత్ రెడ్డి గొప్ప కానుక

## పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ముస్లిం మైనారిటీలకు సీఎం రేవంత్ రెడ్డి గొప్ప కనుక ఇచ్చారని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. 'ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన', ' రేవంత్ అన్న కా సహారా ' పేరుతో ఈ పథకాలను అమలు చేయనున్నారు. మైనారిటీ వర్గాలకు చెందిన వితంతు, విడాకులు తీసుకున్నవారు, అనాథలు, అవివాహిత మహిళలకు, ఫకీర్, దూదేకుల వంటి సామాజిక వర్గాలకు చెందిన మహిళలకు ఈ పథకాల ద్వారా సహాయం అందజేయనున్నారు. ఈ రెండు పథకాల కోసం రూ.30 కోట్లు నిధులను తెలంగాణ ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండు పథకాలు మైనారిటీల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తాయని.. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తాయని వెల్లడించారు. వితంతువులు, విడాకులు పొందిన వారు, అనాథలు, అవివాహిత మహిళలు చిన్న వ్యాపారాలు మొదలుపెట్టి స్వయం ఉపాధి పొందేలా ఇందిరమ్మ యోజన తోడ్పడుతుందని తెలిపారు. ఫకీర్, దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాలు ఇవ్వడం వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తుందని అన్నారు.

మిగతా 2లో

### జూబ్లీహిల్స్‌లో

# కుండపోత వర్షం

- కృష్ణ నగర్‌లో నదులను తలపిస్తున్న వరద నీరు
- గత కొన్ని నెలలుగా నీటిలోనే సావాసం చేస్తున్న కృష్ణ నగర్ వాసులు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: సోమవారం సాయంత్రం కురిసిన కుండపోత వర్షం జూబ్లీహిల్స్ ప్రాంతాన్ని అతలాకుతలం చేసింది. ఎగువ ప్రదేశాల నుండి వచ్చిన వర్షపు నీరు దిగువ ప్రాంతమైన కృష్ణానగర్ కాలనీకి చేరి, రహదారులు, వీధులు నదులను తలపించేలా మారాయి. మనిషికి నడుము వరకూ నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. **ప్రజల సమస్యలు–నిత్య జీవితంపై ప్రభావం..** కృష్ణానగర్ వాసులు గత కొన్ని నెలలుగా వరద నీటితోనే జీవనం సాగిస్తున్నారు. వర్షం పడితే గృహాలు నీటితో నిండిపోవడం, పిల్లలు పాఠశాలకు వెళ్లలేకపోవడం,

మిగతా 2లో

### బతుకమ్మ పండుగ రోజు

# పేదల బ్రతుకులు రోడ్డున పడేసారు

## హైడ్రా బాధితులను పరామర్శించిన ఈటల



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారంలోని ఐదు బస్తీలలో ఉన్న పేదల ఇళ్ళను హైడ్రా కూల్చి వేసిన విషయం తెలిసిందే.. సోమవారం మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సంఘటన స్థలానికి చేరుకొని కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులు పరామర్శించారు. బస్తీలన్నీ కలియ తిరుగుతూ బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 60 గజాలు గుడిసెలలో ఉండే వాడి మీదనా మీ ప్రతాపం. డబుల్ బెడ్ రూం దేవుడు ఎరుగు, 40 ఏళ్లుగా ఇక్కడే పని చేసి బ్రతికే పేదవారి ఇళ్ళు కూల్చారు. దేశం ఇంకో దేశం మీద దాడి చేసినట్టు దొంగ దెబ్బ తీసినట్టు.. పదుల సంఖ్యలో జేసీబీలు పెట్టి ఆదివారం వచ్చి కళ్ళముందు ఇల్లు కూలగొట్టారు. ఉన్న వారికైనా లేనివారికైన పిల్లలు పిల్లలే కదా.. రాత్రి అంత ఆ పిల్లలతో వర్షంలో ఉన్నారు. కరెంటు స్తంభాలు కూలగొట్టి కరెంటు లేకుండా, తాగడానికి నీళ్లు లేకుండా చేశారు. చనిపోయినా దిక్కులేనీ వాళ్ళు ఇక్కడ ఉంటున్నారు. వారి దీనావస్థికి కనికరించాలని

మిగతా 2లో

# ముస్లిం మైనారిటీలకు సీఎం రేవంత్ రెడ్డి గొప్ప కానుక

**ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన:** వితంతువులు, విడాకులు పొందినవారు, అనాథలు, అవివాహిత మహిళలకు ?50,000 సాయం. రేవంతన్నా కా సహారా %-% మిస్కీన్‌ల కోసం: ఫకీర్, దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాలు, ఒక్కొక్కరికి రూ. లక్ష గ్రాంట్.. అక్టోబర్ 6 వరకు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు https://tgobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.రెండు పథకాల కింద ప్రయోజనాలను పొందడానికి %ు+ాదీవీమీ% వెబ్ సైట్ %స్త్రశీఎ-ఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% లో ఆన్‌లైన్ లో అప్లై చేసుకోవాలని, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ముగింపు తేదీ: 06.10.2025 అర్ధరాత్రి వరకు ఉంటుందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.**మోపెడ్‌ఱ / సైకిళ్ళు / ఇ-సైకిళ్ల రూపంలో ఒకేసారి ఆర్థిక సహాయం మంజూరు చేయడానికి అర్హత ప్రమాణాలు:** 1. దరఖాస్తుదారుడు ఫకీర్ / దుదేకుల / దుర్బల ముస్లిం సమాజానికి చెందినవాడు అయి ఉండాలి. 2. చిరునామా రుజువుగా దరఖాస్తుదారుడి ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డ్ / ఆహార భద్రతా కార్డు (తప్పనిసరి) జతపరచాలి. 3. దరఖాస్తుదారుడి వయోపరిమితి 21 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. (ఓటరు ఐడి / వయస్సు రుజువుగా ఆధార్ కార్డు) తప్పనిసరి 4. మోపెడ్‌లు / సైకిళ్ళు / ఇ-సైకిళ్ల రూపంలో ఒకేసారి మంజూరు ఒక కుటుంబం / ఇంటి యజమానికి ఇవ్వబడుతుంది. 5. గత 5 సంవత్సరాలుగా %ు+వీఙీజ% నుండి ఆర్థిక సహాయం పొందనందుకు దరఖాస్తుదారుడి స్వీయ ప్రకటన.6. ఎంపిక ప్రక్రియను జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ / జిల్లా స్థాయి స్క్రీనింగ్ మరియు ఎంపిక కమిటీ నేతృత్వంలోని జిల్లా కలెక్టర్. . 7. సంబంధిత జిల్లాలో నమోదైన సంబంధిత సంఘం ద్వారా వ్యక్తి గుర్తింపు. 8. ఆర్థిక సహాయం మోపెడ్‌లు / సైకిళ్లు / ఇ-సైకిళ్ల రూపంలో ఒకేసారి గ్రాంట్‌గా విడుదల చేయబడుతుంది. 9. నకిలీలు లేవని నిర్ధారించుకోవడం DMWOల బాధ్యత.

# బతుకమ్మ పండుగ రోజు పేదల బ్రతుకులు రోడ్డున పడేసారు

**మొదటి పేజి తరువాయి :**ఈర్ల రాజేందర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు. బ్రోకర్ల ను ఉరి తీయండి, అరెస్ట్ చేయండి కానీ 40 ఏళ్ల నుండి ఉంటున్న వారి ఇళ్ళను కూలగొట్టి ఆడబిడ్డలకు బతుకమ్మ సంబరాలు లేకుండా చేసి వారి కన్నీటిని చూశారు. 15 వేల కోట్ల కాపాడిన అంటున్నారు. 300 ఎకరాలు అంటున్నారు ఎక్కడ ఉంది 300 గుడిసెలు, ఇల్లు. వాటిని కూలగొట్టి 15 వేల కోట్లు కాపాడాం అని సోషల్ మీడియాలో, మీ ట్విట్టర్ లో ప్రచారం చేసుకోవడానికి సిగ్గు ఉందా అని ప్రశ్నించారు. బస్తీ వాళ్ళతో మాట్లాడండి. నరసింహ బస్తీ, బాలయ్య బస్తీ, గాలిపోచమ్మ బస్తీలో ఉన్నవారిని మానవత్వం ఉంటే వచ్చి కౌన్సిలింగ్ చేయాలనీ కోరారు. హైడ్రా మీకు దమ్మంటే ప్రభుత్వం స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు తొలగించండి. పేద వాళ్ళ ఇల్లు కూలగొట్టి పేదవారి జీవితాలతో చెలగాటమాడ వద్దని హెచ్చరించారు. రంగనాథ్ ఇక్కడికి వచ్చి చూడు.. శంకర్ హిల్స్ లాంటివి, వంద కోట్ల ఎకరా ఉన్న భూములు కబ్జా చేస్తే పట్టించుకోరు, నోరు లేని వారిని, దిక్కు లేని వారిని, పేదరికంలో మగ్గుతున్న వారికి కన్నీళ్ళు పెట్టిస్తే నీకు మంచి జరగదన్నారు. వీరు పరాయి వారు కాదు. పాకిస్తాన్ బంగ్లాదేశ్ వాళ్ళా? భారత మాత బిడ్డలు కాదా? అంటూ ప్రశ్నించారు. ఇదేనా నీ ఇందిరమ్మ రాజ్యం. రూ.2500 ఇవ్వలేదు.. డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు కానీ ఉన్న గూడు చెదరగొడుతున్నారు. ఈ ప్రభుత్వం వెంటనే కూలగొట్టిన వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలి. ప్రభుత్వ భూములు పేదలకు దక్కాలి బ్రోకర్లకు కాదని అన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కుండపోత వర్షం

**మొదటి పేజి తరువాయి :**

వృద్ధులు బయటకు వెళ్లలేకపోవడం నిత్య జీవితంలో పెద్ద సమస్యగా మారింది. చిన్న వ్యాపారాలు, దుకాణాలు, పాలు%-%కూరగాయల సరఫరా పూర్తిగా దెబ్బతింటున్నాయి. **ప్రజల ఆవేదన..** ప్రజలు ఆగ్రహంతో చెబుతున్నారు %-% "ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ మా కష్టాలు మాత్రం అలాగే ఉన్నాయి. అధికారులూ, ప్రజాప్రతినిధులూ తరచూ వచ్చి చూసి వెళ్ళిపోతున్నారు. కానీ శాశ్వత పరిష్కారం మాత్రం ఎవరూ చూపించడం లేదు." ప్రత్యేకంగా డ్రెయినేజ్ సమస్య కృష్ణానగర్ లో తీవ్రమైంది. కాల్వలు పూడిపోవడం, డ్రెయినేజ్ సరైన విధంగా లేకపోవడం వలన, చిన్న వర్షానికే వీధులు చిత్తడిగా మారుతున్నాయి. **అధికారుల వైఖరిపై విమర్శలు.** గత ప్రభుత్వ కాలంలో ఇలాంటి సమస్యలు పరిష్కారం కనబడలేదని. కానీ ఇప్పుడు 24 గంటలూ నీరు నిల్వ ఉండే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరచూ వచ్చి పర్యటించే అధికారులూ, ప్రజాప్రతినిధులూ తాత్కాలిక భరోసాలు మాత్రమే ఇస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.**ప్రజా ఆరోగ్యం ప్రమాదంలో..** ఎప్పటికప్పుడు నిల్వ నీరు ఉండటం వలన మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయి. పల్లెటూర్లలో ఉండే సౌకర్యాలకంటే చెడు పరిస్థితి నగరంలోని ఈ కాలనీలో ఉందని నివాసులు వాపోతున్నారు. **ప్రజల నినాదం-శాశ్వత పరిష్కారం కావాలి.. .** "మేము పన్నులు కడుతున్నాం, ఓటు వేస్తున్నాం. కానీ మాకు దక్కేది వరద నీటేనా?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కృష్ణానగర్ ప్రజలు ఒకే డిమాండ్ చేస్తున్నారు. డ్రెయినేజ్, వరదనీటి కాల్వలకు శాశ్వత పరిష్కారం.

**రాబోయే ఎన్నికలలో ప్రభావం ..** ఎన్నికల ముందు ఇలాంటి సమస్యలు తీవ్రంగా వెలుగులోకి రావడం స్థానిక రాజకీయ పార్టీలకు తలనొప్పిగా మారింది. వర్షాలు తగ్గినా నీటి ఇబ్బందులు తగ్గకపోవడం ప్రజల్లో అసహనాన్ని పెంచుతోంది. ఎన్నికల వేళలో ఈ సమస్యలే ప్రజల తీర్పులో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది.

## భిన్నత్వంలో ఏకత్వం...అన్ని రాష్ట్రాల అభ్యర్థులతో ఎస్కీలో కన్నుల పండుగ

### డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా లో సోమవారం 22 సెప్టెంబర్, 2025 ఒకేరోజు ఏడు డివిజన్లకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలు ప్రారంభం కావడంతో భారతదేశం అంతా ఇక్కడే ఉన్నట్లు సంతోషంగా ఉందని కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు అన్నారు. ప్రతిరోజూ ట్రైనింగ్ కార్యక్రమాలు జరుగుతున్నప్పటికీ వివిధ విభాగాలు వివిధ తేదీల్లో నిర్వహిస్తారని, కానీ ఈసారి ఏడు డివిజన్ల కార్యక్రమాలు ఒకేరోజు ప్రారంభం కావడం భిన్నత్వంలో ఏకత్వం లాగా దేశమంతా ఒకటే.. పౌరులందరూ సమానులే అనేది ప్రత్యక్షంగా కనబడుతున్నదన్నారు. కాలేజ్ లోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ద్వారా మేఘాలయ రాష్ట్రం నిప్కో నుండి వచ్చిన అభ్యర్థులకు డేటాబేస్ డిజైన్ హై-స్పీడ్ పాటు నూతన విశ్లేషణలపై వచ్చే నెల అక్టోబర్ 3 వరకు శిక్షణ ఇస్తుండగా, వాటర్ రిసోర్సెస్ డెవలప్మెంట్ విభాగం ఏర్పాటు చేసిన హైడ్రాలిక్ గేట్స్, డిజైన్, ఎరెక్షన్, డిస్ మంట్లింగ్ పై ఉత్తరాఖండ్, పుదుచ్చేరి, చండీగఢ్, మధ్య ప్రదేశ్, తెలంగాణ లో పనిచేస్తున్న అసిస్టెంట్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు స్థాయి అధికారులకు నిపుణులైన ఫ్యాకల్టీలతో శిక్షణ ఇస్తున్నట్లు రామేశ్వర్ రావు తెలిపారు.సివిల్ ట్రాన్స్ పోర్టేషన్ విభాగం ఏర్పాటు చేసిన మినిమైజేషన్ ఆఫ్ వెహికల్ పార్కింగ్ యూజింగ్ ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ పై గుజరాత్, తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ, పోలీస్ అధికారులకు, మేనేజ్మెంట్ అండ్ టెక్నాలజీ విభాగం ఏర్పాటు చేసిన క్వాలిటీ ఎనాలిసిస్ పై రక్షణ రంగానికి చెందిన కలకత్త ముంబయి న్యూ ఢిల్లీ నుండి విచ్చేసిన అధికారులకు అయిదు రోజుల శిక్షణ ఇస్తున్నట్లు డైరెక్టర్ తెలిపారు. పవర్ అండ్ ఎనర్జీ విభాగం నిర్వహిస్తున్న ఎనర్జీ పోర్ట్ ఫోలియో మేనేజిమెంట్, పిల్ ఫెరేజ్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ, సైబర్ సెక్యూరిటీ ఇన్ పవర్ సెక్టార్, సి ఈ ఏ రెగ్యులేషన్స్, ఎనర్జీ ట్రాన్సిషన్ తదితర విషయాలపై వివిధ రాష్ట్రాలకు డిస్కామ్ ఇంజనీర్లకు శిక్షణ ఇస్తున్నట్లు రామేశ్వర్ రావు తెలిపారు. ఫ్యాకల్టీ డెవలప్మెంట్ నిర్వహిస్తున్న డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలో పనిచేస్తున్న వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళా సైంటిస్ట్, టెక్నాలజిస్టులకు సంబంధింత విషయాల్లో శిక్షణ ఇస్తున్నట్లు, అన్ని శిక్షణ కార్యక్రమాలు ఈ వారం మొత్తం వుంటాయని, అన్ని శిక్షణా కార్యక్రమాలకు కలిసి నూటా ఇరవై మంది వివిధ రాష్ట్రాల నుండి రావడం, వీరందరికీ సబ్జెక్టు ఎక్సపర్ట్స్ తో శిక్షణ ఇస్తున్నట్లు రామేశ్వర్ రావు తెలిపారు.అన్ని డివిజనల్ హెడ్స్ ఆఫ్ ది డిపార్టుమెంట్స్ యు విద్యాసాగర్, డాక్టర్ ఆర్. వెంకటరెడ్డి, డాక్టర్ యు ఎస్ జ్యోతి, డాక్టర్ విద్యాసాగర్ అనితా అగర్వాల్, సయ్యద్ అగ్గర్ సాయి కిషోర్, నరేష్, కవిత తదితరులు హాజరైనారు

## మియాపూర్‌లో ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించిన ట్రాఫిక్ పోలీసులు




మియాపూర్,మేజర్ న్యూస్ : ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. సోమవారం మియాపూర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో విశ్వనాథ గార్డెన్ నుంచి జేపీ నగర్ రోడ్డు వరకు రహదారుల పక్కన ఉన్న ఆక్రమణలను వారు తొలగించారు.ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ట్రాఫిక్ సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకుంటామని తెలిపారు.

## జీటీఎస్ అమ్మవారి ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి మహోత్సవములు ప్రారంభం

### ప్రత్యేక పూజలు చేసిన ఆలయ ఈవో గుమ్మడిదళ్ల సుధాకర్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని జీటీఎస్ కాలనీలో ఉన్న శ్రీ వీరాంజనేయ భవానీ శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానంలో సోమవారం దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారిని శ్రీ భవానీ దేవి అలంకరణలో భక్తులు పూజించారు. ఈ సందర్భంగా దేవాలయ కార్యనిర్వహణాధికారి గుమ్మడిదళ్ల సుధాకర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలతోపాటు దసరా ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జీటీఎస్ దేవాలయ అమ్మవారికి భక్తుల పాలిటి కొంగు బంగారంగా ఎంతో ప్రత్యేకత ఉందని, ఆలయంలో జరిగే ప్రత్యేక పూజలకు భక్తులు హాజరై ఆ తల్లి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## హమాలీ బస్తీలో పర్యటించిన కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి ఆదం సంతోష్ కుమార్ తెలిపారు. సోమవారం ఉదయం ఆయన హమాల్ బస్తీలో స్థానిక ప్రజలతో కలిసి పర్యటించి స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పాఈర్ట నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో హరి గంగాధర్‌కు పీహెచ్‌డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి కోట్ని హరి గంగాధర్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'క్యాన్సర్ నిరోధక ఏజెంట్లను లక్ష్యంగా చేసుకుని ఎపిడెర్మల్ గ్రోత్ ఫ్యాక్టర్ రిసెప్టర్ గా కొన్ని కొత్త ఫ్యూజ్డ్ హెటెరోసైక్లిక్ హైబ్రిడ్ అణువుల సంశ్లేషణ 'పై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధన ఔషధ రసాయన శాస్త్రం, క్యాన్సర్ పరిశోధనలకు గణనీయంగా తోడ్పడుతుందన్నారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అన్నాప్రగడ రత్నమాల సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ గంగాధర్ సిద్ధాంతం నూతన సమ్మేళనాల నిర్మాణాత్మక ప్రాముఖ్యత, సంశ్లేషణ, రసాయన చర్య, జీవసంబంధ కార్యకలాపాలను నొక్కి చెప్పడం ద్వారా హెటెరోసైక్లిక్ కెమిస్ట్రీ రంగాన్ని అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఫార్మాకోఫోర్ హైబ్రిడైజేషన్ విధానం ద్వారా రూపొందించబడిన కౌమరిన్-థియోజోలి డిన్-2,4-డయోన్-పైరజోల్ హైబ్రిడ్లు,4-అజైండోల్-మోర్ఫోలిన్-1,3,4-ఆక్సాడియాజోల్ కంజుగేట్లు, కౌమరిన్-పైపెరాజైన్-1,2,3-ట్రయాజోల్ హైబ్రిడ్లకు సమర్థవంతమైన సింథటిక్ పద్ధతులను అభివృద్ధి చేయడంపై ఈ అధ్యయనం దృష్టి సారించిందన్నారు. ఈ నూతన అణువులలో చాలావరకు అద్భుతమైన క్యాన్సర్ నిరోధక చర్య, శక్తివంతమైన ఈజీఎఫ్ఆర్ -లక్ష్య లక్షణాలను ఇన్ విట్రోలో ప్రదర్శించాయని, భవిష్యత్తు చికిత్సా ఏజెంట్లుగా పనిచేస్తాయని తెలిపారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు డాక్టర్ హరి గంగాధర్ ను అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లో వెంకటేశ్వర్ నగర్ 33 బ్లాక్ నల్ల పోచమ్మ దేవాలయం, మాధవరం కాలనీ ఏ బ్లాక్ వెల్ఫేర్ అసోసియేషన్ మల్లికార్జున వెల్ఫేర్ అసోసియేషన్ వెంకటేశ్వర్ నగర్ లో బతుకమ్మ పండుగ సందర్భంగా సాయంత్రం స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాలు అమలు చేయండి : కిశన్ చంద్ ఫౌండేషన్ ట్రస్ట్ వినతి

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రభుత్వ అధికారులు హైకోర్టు ఆదేశాలు అమలు చేయాలని కిశన్ చంద్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ త్రిలోక్ చంద్ కోరారు. శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరగూడలో ఉన్న కిశన్ చంద్ ఫౌండేషన్ ట్రస్ట్ ఎంఎ గార్డెన్ ఫంక్షన్ హాల్‌కు సంపూర్ణ యజమానులు, లీజుదారులుగా ఉన్నామన్నారు. అయితే, 2025 సెప్టెంబర్ 11న ప్రభుత్వ అధికారులలో కొందరు మండల రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి సహా పై అధికారుల ఆదేశాల మేరకు చట్టపరమైన విధి విధానాలు పాటించకుండా బలవంతంగా మా ఆస్తిలోకి ప్రవేశించారన్నారు. ప్రధాన ప్రవేశ ద్వారానికి తాళం వేశారన్నారు. ఆస్తి ప్రభుత్వానికి చెందిందని బోర్డులు ప్రదర్శించారని పేర్కొన్నారు. 2025 సెప్టెంబర్ 12న తెలంగాణా హైకోర్ట్ వద్ద 27718/2025, 27715/2025లో ఆదేశాలు పొందామన్నారు. ఈ ఆదేశాల ప్రకారం.. తక్షణ చర్యలు తీసుకోవద్దని, తాళాలు తొలగించమని పేర్కొన్నారన్నారు. ఈ సందర్భంగా కిశన్ చంద్ ఫౌండేషన్ ట్రస్ట్ ట్రస్టీ ఇమ్రాన్ బిన్ హజీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చట్టాలను అమలు చేయడంలో అలసత్వం వహించడం దురదృష్టకరమన్నారు. టౌన్ సర్వే ల్యాండ్ రికార్డ్ (టూఎస్ఎల్ఆర్)లో నమోదును టైటిల్ డాక్యుమెంట్‌గా పరిగణించలేమన్నది అందరికీ తెలిసిన విషయమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వెర్సస్ హైదరాబాద్



పాటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ (2010) ఐదు సుప్రీంకోర్టు కేసులు 382, దాని తర్వాత అనేక ఇతర తీర్పులలో సుప్రీంకోర్టు ధృవీకరించిందన్నారు. లీజుదారులు ట్రేడ్ లైసెన్స్, కార్మిక శాఖ, ఇతర విభాగాల నుంచి చట్టబద్ధంగా అనుమతి పొంది ఫంక్షన్ హాల్‌ను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఉన్నతాధికారుల ప్రోద్బలంతో మండల్ రెవెన్యూ అధికారి హిమాయత్‌నగర్ అన్యాయంగా తాళం వేశారన్నారు. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి తాళం తొలగించాలని ఆదేశిస్తూ, యాజమాన్య ప్రకటన కోసం ట్రస్ట్‌కు 10 రోజుల సమయం ఇచ్చారన్నారు. అయినా తాళం తొలగించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ట్రస్టీ కైలాష్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

### శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో అమ్మవారు బాలా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ప్రసిద్ధి చెందిన కర్మన్ ఘాట్ శ్రీ హనుమాన్ దేవస్థానములో వేంచేసి యున్న శ్రీ దుర్గా మాత నవరాత్రులలో మొదటి మొదటిరోజు భక్తులకు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారములో దర్శనమిచ్చారు. వేద పండితుల ద్వారా సామూహిక చండీ హెూమము నిర్వహించారు. అలయ కార్యనిర్వహణాధికారి యన్. లావణ్య, పాలక మండలి చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, ధర్మకర్తలు కొండ్ర సంతోష్ కుమార్, తోకటి కిరణ్ కుమార్, దిండు ప్రవీణ్ గౌడ్, ఎనుముల రవీందర్ రెడ్డి లు మరియు భక్తులు అధిక సంఖ్యలో అమ్మవార్ల దర్శనము చేసుకున్నారు.



యూసుఫ్ గూడ డివిజన్ బి ఆర్ యస్ పార్టీ బూత్ కమిటీ నాయకులుతో సమావేశమైన జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ నాయకులు మాగంటి వజ్రనాథ్..జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్



కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో అన్ని మహిళా సంఘాలు సభ్యురాలు కూకట్ పల్లి సర్కిల్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ వేడుకలను కూకట్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గంగాధర్ వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కమ్యూనిటీ ఆర్గనైజర్లు సమైక్య అధ్యక్షులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### సీనియర్ నాయకులు అనిల్ రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఆల్విన్ కాలనీ డివిజన్ సీనియర్ నాయకులు అనిల్ రెడ్డి తండ్రి డి.పిచ్చిరెడ్డి (64) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు నల్లా సంజీవ్ రెడ్డి తదితరులు అనిల్ రెడ్డిని కలిసి పరామర్శించారు.


IN THE COURT OF THE HON'BLE IIIRD ADDL. JUNIOR CIVIL JUDGECUM XXV ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS RANGAREDDY DISTRICT, AT: RAJENDER NAGAR
OS NO. 468 OF 2025
BETWEEN:
Pothula pallavi & others
...Petitioner/Plaintiffs
AND
1. The Tahsildar, Gandipet Mandal &
2. To whom so ever it concern
...Respondent/Defendants.
NOTICE
To Tahsildar, Gandipet Mandal
To whom so ever concern,
Whereas the Plaintiffs that is Pothula Pallavi W/o. Late PothulaPhanindranath Reddy, Aged 49 years, Occ: Home maker, along with PothulaNikhila Veera Chandini, D/o. Late PothulaPhanindranath Reddy, Aged: 22 years, Occ: Student, &Pothula Jayalakshmi, W/o. Late Polareddy, Mother of Late. PothulaPhanindranath Reddy, filed above Suit for Declaration of legal heirs to declare the Plaintiffs, as the legal heir of late PothulaPhanindranath Reddy, and the above case is posted on 25-09-2025 at 10:30 AM., If any persons are having any objection to declare the above said Plaintiff as legal heir of LatePothulaPhanindranath Reddy, you have to appear either in person or through Advocate at the said date and time in above said Court, if you fail to appear before the above said court for any reasons the suit shall be decided on merits.
//BY ORDER OF THE COURT//
M. Govardhan, Advocate
# HNO-3-45, Old Rcpuram, Ramachandrapuram, BHEL, Sangareddy Dist., Hyd-502 032, T.S.
Sangareddy District, Cell : 7330459626



IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM- IV JUDICIAL MAGISTARTE OF FIRST CLASS MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: LBNAGAR
O.S.No. 1174 OF 2025
BETWEEN:
1. Rangavajhula (Narumanchi) Geetha Mahalaxmi, w/o late R.V.Panduranga Sarma, Aged 54 years, Occupation: Housewife R/o. Plot NO.76A, H.No.2-3-322 Sri Sainagar, Road No 4, Nagole Post. Hyderabad 500068. (AADHAR NO.9275 1183 0476)
2. Rangavajhula Sribharadwaj, S/o late Panduranga Sarma, Aged 35 years, Occupation: Private Employee R/o. Plot NO.76A, H.No.2-3-322, Sri Sainagar, Road No.4, Nagole Post, Hyderabad 500068 (AADHAR NO. 6833 3581 3382)
3. P.SriVedavalli, W/o P.N.Raghuram, D/o. late R.V.Panduranga Sarma Aged 38 years, Occupation: Private Employee, R/o. No.67, 1st Cross, Banjara Orchards, Banjara Layout, Near Banjara Bakery, Horamavu, Bangalore, South Bengaluru, Karnataka 560043 (AADHAR NO. 2797 8830 5577
...Plaintiffs
AND
1. The Tahsildar, Uppal Mandal, Medchal Malkajigiri District
2. ALL CONCERNED ...Defendants
To
All Concerned Defendant No.2
Whereas the plaintiffs have instituted the above suit to declare them as only surviving legal heirs of late Sri Rangavazhula Venkata Panduranga Sarma , who died intestate on 01.06.2025. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to suit or who shall be accompanied by some person able to answer all such questions on the 23rd day of October, 2025, at 10.30 am. in the forenoon to answer claim and further you are hereby directed to file on that day a written statement of your defense and to produce on said day all documents in your possession or power upon which you base your defence. Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence as ex-parte.
(BY ORDER OF THE COURT)
N.V.ANANTHA KRISHNA, Advocate,
Plot No.80, Sri Sainagar, Road No.4, Nagole Post, Hyderabad 500068



IN THE COURT OF HON'BLE XXII ADDL. JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.NO 4655 OF 2021
BETWEEN:
Smt. B.L.Krupalini @ Cheyyur Krupalaini& others
...PLAINTIFFS
A N D
The Mandal Revenue Officer, Himayathnagar Mandal, & another ...DEFENDANTS
TO
All Concerned (Defendant No.2)
PLEASE TAKE NOTICE
That the Plaintiffs filed the above Suit for declaration to declare them as absolute legal heirs of deceased B.N. Rajasimha @ Bhimraj Narasimhulu Rajasimha S/o. B.L. Narasimhulu R/o. 1-10-96, Ashok Nagaar, Hyderabad.
If any person/s have any objections or claims, he/she/they may appear before the above Honourable Court on 23-12-2021 at 10.30 AM either in person or through Advocate, otherwise, the matter will be decided in your absence.
// By order of the Court//
Y.KRISHNA MOHAN RAO
ADVOCATE
#105, Balaji Bhagyanagar Apartments, Nallakunta, Hyderabad.
Counsel for the Plaintiffs
Phone No. 9866661117



IN THE COURT OF THE HON'BLE I ADDL.JUNIOR CIVIL JUDGE, CUM I METROPOLITAN MAGISTRATE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI
O.S. NO. 731 OF 2025
Between:
Anant Vaman Joshi and others
...Plaintiffs
AND
1. The Tahasildar/MRO, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District
2. To all concerned ...Defendants
To
All concerned
NOTICE
That the above named plaintiffs filed the above suit for Declaration to declare them as legal heirs of deceased Late Vaman Hanamanta Charya Joshi, who died intestate on 21-02-2012, due to ill-heath by leaving behind the plaintiffs as his legal heirs the above suit is pending before the Hon'ble I Addl. Junior Civil Judge, Medchal-Malkajgiri District at Malkajgiri and the above suit is posted on 14-10-2025 for any objections. If any person/ s is/are having any objections he/she may appear before the Hon'ble Court on 14-10-2025 at 10:30 AM either in person or through an advocate, failing which the matter will be decided as per Law in your absence.
(BY ORDER OF THE COURT)
S. MANGAIAH, Advocate
H.No. 1-2-51, Yellareddyguda, Kapra GHMC & Mandal Kapra, Medchal-Malkajgiri District-500103
Mobile No. 9346803850

సూర్య
www.suryaa.com
మంగళవారం
23 సెప్టెంబర్ 2025

# సమాజ హితం కోసం వన్ కాలనీ వన్ స్టాండ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సమాజ హితం కోసం అంటూ హాస్టల్ వ్యవహారాలపై కాలనీ వాసులందరూ ఐక్యమత్యంగా ముందుకు వచ్చి వన్ కాలనీ వన్ స్టాండ్ అంటూ నినదించారు. కెపిహెచ్బి కాలనీలో పుట్టగొడుగుల వెలుస్తున్న హాస్టలు వాటి పనితీరు కారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వన్ కాలనీ వన్ స్టాండ్ అనే నినాదంతో జాన్ మోజెస్, సయ్యద్ రావెల్లా అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. పార్టీలకు అతీతంగా నివాసితులు, వృద్ధు లను ఒకే వేదికపై తీసుకువచ్చి వారి అభిప్రాయాలను సేకరించారు. కెపిహెచ్బి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ తోపాటు కెపిహెచ్బి కాలనీ నందు అన్ని ఫేజ్ ల చెందిన యూత్ అసోసియేషన్ లో ఏకధాటిపై తీసుకువచ్చి వారి సూచనలను పరిగణలో తీసుకోవాలని నిర్ణయించారు.కాలనీలో 600 హాస్టల్ లలో నివాసముంటున్న వివిధ రకాల విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగస్తులు పలు కారణాలు కారంగా వచ్చి నివాసం ఉంటున్న వారి వల్ల కెపిహెచ్బి కాలనీ లోని ఆయా ప్రాంతాల్లో స్థానికంగా నివాసం ఉంటున్న కుటుంబ నివసితుల ఇబ్బందులను దృష్టిలో సమస్యలు పరిష్కారించాలని ముఖ్య ఉద్దేశం తో నిర్ణయం తీసుకున్నారు. వన్ కాలనీ వన్ స్టాండ్ అనే నినాదంతో ఈ యొక్క పోరాటాన్ని మొదలుపెట్టారు. రానున్న రోజులో ఇంక సమస్యలు పరిష్కారించకపోతే అధికారులు దృష్టికి తీసుకెళ్తామని బలంగా నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల నుండి వృద్ధుల నుండి యూత్ సభ్యుల నుండి తెలుసుకున్న ప్రధాన సమస్యలు పలువురు దృష్టికి తీసుకువచ్చారు. పార్కింగ్ సమస్యలు నివారించడానికి ప్రతి భవనము నందు గ్రౌండ్ ఫ్లోర్ లోనే పార్కింగ్ కేటాయించే విధానంగా భవనాన్ని తీర్చిదిద్దుకోవడం. స్వీయ సెక్యూరిటీ నేర్పరచుకోవడంతో పాటు ఎమర్జెన్సీ సర్వీసుకు సిద్ధంగా ఉండాలి అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధించాలి అని నిర్ణయించారు.ఆడపిల్లలు మగ పిల్లలు దగ్గరగా కూర్చోవడం అసభ్యంగా ప్రవర్తించడం బహిరంగ ప్రదేశాల్లో కూర్చొని ఇతర నివాసులు ఇంటి ముందు కూర్చొని ఎక్కువ సమయం గడిపి అసభ్యంగా ప్రవర్తించే విధానానికి స్వస్తి పలకాలి.పూర్తి హాస్టల్ వాతావరణం పెరగడంతో స్థానికంగా నివాసం ఉండి ఓటర్ల సైతం ఇతర ప్రదేశాలకు వెళ్ళిపోతున్నారు. ఇలా వెళ్లిపోవడం వల్ల ఏ పార్టీ ఉన్నప్పటికీ అభివృద్ధిలో భాగస్వామ్యం కాదనేది కూడా గుర్తుంచుకోవాలి. అందువల్ల నివాసితలు ఇబ్బంది కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉంది.ఈడబ్ల్యూఎస్ ఉన్న ప్రదేశాలలో హాస్టల్స్ కి పర్మిషన్ ఇవ్వకుండా చూసుకోవాలి. ప్రతి గల్లీలో స్ట్రీట్ లైట్స్ వెంటనే ఏర్పాటు చేయాలి. సర్వీస్ రోడ్ లో ఉన్న షాపుల వల్ల రోడ్లు ఆక్రమించడంతోపాటు వాహనాలు రాకపోకలకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తోపుడుబండ్లు కూడా అక్కడే ఉండడం వల్ల రోడ్డు ఆక్రమించి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ విషయాన్ని ట్రాఫిక్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించాము. ఇతర రాష్ట్రాల పార్టీల ర్యాలీలు, పుట్టినరోజు వేడుకలు, సినిమా హీరోల వేడుకలు సౌండ్స్ పెడుతూ స్థానిక నివాసులను ఇబ్బందులు పెట్టే అంశం గురించి పూర్తి చర్యలు తీసుకొని నివారించాల్సిన అవసరం ఉందని సూచించడం జరిగింది. ఇది మొదటి సమావేశం కావున ప్రస్తుతానికి ప్రధాన అంశాలు మాత్రమే చర్చించడం జరిగింది. భవిష్యత్తులో మరిన్ని అంశాలు ప్రజల సంక్షేమం దృష్ట్యా స్థానిక కాలనీ సమస్యలను అందరి ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం రెండో సమావేశం నిర్ణయించాలని సమావేశంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి కాలనీలోని వివిధ పేస్ లకు చెందిన వెంకట్ గౌడ్, అట్లూరి దీపక్, మగ్దుం భాయ్, దిల్షాద్, ముబీన్ భాయ్, దినేష్ నాయుడు, సాయినాథ్ రెడ్డి, తులసి రెడ్డి, తేజ, మహేష్ ధనలక్ష్మి, వాసు వర్మ, అమర్నాథ్ నాయుడు, బాలు చౌదరి, ప్రమోద్ పవర్, గోవర్ధన్, మోజస్ మహేష్, పవన్ రెడ్డి, కేబుల్ ప్రసాద్, చందు చౌదరి, టంపు, కోటిపల్లి బాబి, ఆదినారాయణ, శ్రీను, వంశీ, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవ పూజలు



చార్మినార్, మేజర్ న్యూస్: పాత నగరం చారిత్రాత్మకమైన శ్రీ లక్ష్మీనేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం దేవి శరన్నవరాత్రి ఉత్సవ పూజా వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ చైర్మన్ మా రెడ్డి దామోదర్ రెడ్డి సలహాదారు వరకాల యాదగిరి ఆలయ కమిటీ ప్రతినిధి వెంకటేష్ దంపతులు పతాకావిష్కరణ కార్యక్రమంతో నవరాత్రి ఉత్సవాల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం అమ్మవారికి అభిషేక పూజలు జరిపారు. శరన్నవరాత్రి ఉత్సవ పూజల సందర్భంగా మొదటి రోజు అమ్మవారిని బాల త్రిపుర సుందరి అవతారం అలంకరణతో శోభాయమానంగా అర్చక స్వాములు తీర్చిదిద్దారు. అనంతరం కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కౌడిమహేందర్ రెడ్డి.. కాపర్తి శ్రీనివాస్.. జన్నాఅభ్యుదయ సంఘం అధ్యక్షుడు పులికంటి నరేష్.. ప్రణవ భక్త జన సమాజం ప్రతినిధులు ఆదిరెడ్డి.. రాంరెడ్డి. అంజయ్య. ఆలయ కమిటీ ప్రతినిధులు సత్యనారాయణ.. గోషిక రాజ్యలక్ష్మి.. మధు.. రాకేష్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు. వందలాది మంది భక్తులు శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగాఅమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. విజయదశమి అక్టోబర్ రెండు వరకు ఆలయంలో అమ్మవారికి నవరాత్రి పూజలు భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ మా రెడ్డి దామోదర్ రెడ్డి తెలిపారు ఉదయం అభిషేకము ప్రత్యేక అలంకరణ సాయంత్రం అమ్మవారి కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు వివరించారు. సాయంత్రం వేళ ఆధ్యాత్మిక భక్తి ప్రధానమైన సంగీత సాంస్కృతిక ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. అలాగే దాండియా ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. నవరాత్రి ఉత్సవ పూజల్లో పలువురు ప్రముఖులు పాల్గొంటారని తెలియజేశారు.

# న్యూయార్క్ నగరంలో ఘనంగా బతుకమ్మ పండగ

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ అమెరికా తెలుగు అసోసియేషన్ (టి టి ఏ), న్యూ జెర్సీ చాప్టర్ ఆధ్వర్యంలో న్యూయార్క్ నగరంలో ఘనంగా బతుకమ్మ పండుగను నిర్వహించారు.అమెరికా అంతటినుంచి వచ్చిన దాదాపు 3 వేలకు పైగా తెలుగు కుటుంబాలు ఈ వేడుకల్లో పాల్గొని, తెలంగాణ వాతావరణాన్ని తలపించేలా ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. పూలతో చేసిన బతుకమ్మలతో, పాటలతో, నృత్యాలతో తెలంగాణ సాంస్కృతిక వైభవం ప్రతిఫలించింది.ఈ కార్యక్రమానికి భారతదేశం నుండి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ప్రఖ్యాత విద్యావేత్త, పర్యావరణవేత్త, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ %ఢ% డెవలప్‌మెంట్ కౌన్సిల్ జాతీయ సలహాదారు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ని, టి టి ఏ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. అలాగే ప్రొఫెసర్ డాక్టర్ రెగట్ట రవీంద్ర రెడ్డి, సమా అమరేందర్ రెడ్డి లు హాజరై వేడుకలను మరింత ప్రత్యేకంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా డా. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ: "బతుకమ్మ పూల పండుగ మాత్రమే కాదు, రాబోయే తరాలకు జ్ఞానం, విలువలు, సంప్రదాయాలను అందించే పండుగ. ఇలాంటి వేడుకల ద్వారా మన వ్యవస్థలను, మన సంస్కృతిని పిల్లలకు పంచి, తెలంగాణ



వారసత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా నిలుపుకోవాలి" అని అన్నారు.ఈ వేడుకలు తెలంగాణ సాంస్కృతిక గౌరవాన్ని, ఏకత్వాన్ని ప్రతిబింబిస్తూ, యువతరాన్ని తమ సంప్రదాయాలను సజీవంగా ఉంచేందుకు ప్రేరేపించాయి.

## మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం అభినందనీయం : మౌనిక సుంకర





దుందిగల్ మేజర్ న్యూస్ : మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమని, అలాగే స్థానిక ప్రజలు ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బిజెపి మీడియా, న్యాయ సలహాదారు, శక్తి వాహిని వ్యవస్థాపకులైన మౌనిక సుంకర సూచించారు. సోమవారం బాచుపల్లిలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ మల్కా కొమురయ్య (ఎమ్మెల్సీ), డైరెక్టర్ సుశీల్ కుమార్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. నేత్ర ఐ ఇన్స్టిట్యూట్, ఏవీఆర్- కెఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్, ఎస్ ఎస్ జె కాలేజ్ వైద్య విద్యార్థుల సహకారంతో ఈ హెల్త్ క్యాంప్ ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బిజెపి మీడియా, న్యాయ సలహాదారు, శక్తి వాహిని వ్యవస్థాపకులైన మౌనిక సుంకర ముఖ్యఅతిథిగా విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్ కుమార్ గుడాపాటి ఇక్కడికి వచ్చినటువంటి పేషెంట్స్ కి మెరుగైన వైద్య సేవలు అందించారు.

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ప్రధాని నరేంద్రమోడీ

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారత దేశాన్ని ప్రపంచ దేశాలలో ముందు వరుసలో ఉంచిన భారత ప్రధాని నరేంద్రమోడీ చిత్ర పటానికి బౌద్ధనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు పి. సాయి ప్రసాద్ గౌడ్ అధ్యక్షతన అంబర్ నగర్ ఏకశిలా మెడికల్ షాప్ వద్ద పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనాన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రవి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలో స్లాబ్‌ను తగ్గించి పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక చేయూతనిస్తుందని దసరా పండుగ శుభాకాంక్షలతో నేటి నుంచి జీఎస్టీలో మార్పులు వచ్చిన సందర్భంగా ప్రధాన నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయం జరిగిందని రవిప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్, దత్తు, కుమార్, నాగరాజు, ఓములు, సాయి, బబ్లు, జ్యోతి, రాములు, సైదులు మరియు బస్తీ వాసులందరూ కూడా పాల్గొన్నారు.

## టిజివో మహిళా కమిటీ బతుకమ్మ వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలో టి.జి.వో. సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొనవల్సిందిగా జిల్లా కమిటీ సభ్యులు ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు బతుకమ్మ పండుగ విశిష్టత, కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన వివరాలను వివరించారు. అనంతరం మహిళా కమిటీ సభ్యులతోకల్సి బతుకమ్మ పండుగ వేడుకల కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్. ఏంజులరెడ్డి,ఈ.సి. మెంబర్ జె. పూర్ణం, అమరావతి,జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,జిల్లా ఉపాధి కల్పనాధికారి వందన,టిజివో జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణా యాదవ్, కార్యదర్శి అబ్దుల్ ఖాదర్,అససియేట్ అధ్యక్షులు జి. ఆశన్న, ఉపాధ్యక్షులు రాజేందర్, జాయింట్ సెక్రెటరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబీసీ లాఫింగ్ క్లబ్' ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు







మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పూలపండగ బతుకమ్మ సంబరాలను సోమవారం మల్కా జిగిరి సఫిల్ గూడ మినీ మినీ ట్యాంక్ బండ్ వద్ద 'ఏబీసీ లాఫింగ్ క్లబ్' ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హజరై నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలతో కలిసి ఆమె బతుకమ్మ ఆడారు. అనంతరం కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మాట్లాడు తూ...ఇది పూలపండుగ. తెలంగాణ మట్టి వాసన. తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ పండుగ అంటే మహిళలకు ఎంతో ఇష్టమన్నారు. తమ చిన్ననాటి నుంచి నేటి వరకూ బతుకమ్మ పండుగను ఎరుగుదమని,మహిళలు అందరూ తీరొక్క పూలతో బతుకమ్మను తీసుకుని వచ్చి, ఒక చోట పేర్చి వాటి చుట్టూ చేరి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడి బతుకమ్మ ఉత్సవాలను ఆనందంగా జరుపుకునే వార మని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు చిన్నారులు మొదలుకొని పెద్దల వరకు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకునే పండుగ గురించి భవిష్యత్ తరాల వారికి తెలియ జేయడానికి ప్రతి యేటా బతుకమ్మ పండుగ ను ఘనంగా జరుపుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా ఆమె మహిళలకు బతుకమ్మ పండుగ శుభా కాంక్షలు తెలిపారు. మట్టిలోనే మనసు ప్రతి బింబిస్తుందని, బతుకమ్మ పండుగ మహిళల శక్తిని, పర్యావరణ పరిరక్షణను, సంప్రదా యాల గౌరవాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ, తెలంగాణలోని ప్రతి ఆడబిడ్డ బతుకమ్మ ఆడటానికి ఇష్టపడుతుందని, బతుకమ్మ పండుగను నేడు దేశవిదేశాల్లోని తెలుగు మహిళలు జరుపుకోవటం ఈ పండుగ ప్రాధాన్యతను చాటి చెబుతుందని ఆమె అన్నారు.

## సూర్యనగర్ కాలనీలో సన్దహర్శించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ షేక్‌పేట్ డివిజన్‌లోని సూర్యనగర్ కాలనీను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విని వెంటనే, త్వరలోనే మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు డి. సత్యనారాయణ, నిజాం ఉద్దీన్, ఖాజా అన్వర్ జునాది, సయ్యద్ మజీద్ ఉద్దీన్, సాజిర్, నవాజ్ ఖాన్ మొహిన్, అఫ్రోజ్, మక్బూల్, ఒమర్, అజీజ్, ముజీబ్, రమేష్, ఇక్బాల్, బిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## మాధవ నగర్ కాలనీలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మద్ది కరుణాకర్ రెడ్డి దంపతులు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 3 లో దుర్గామాత శరన్నవ ఉత్సవాలు సందర్భంగా శ్రీరామ్ సేన నిర్వాహకులు శేఖర్ రెడ్డి, మనోహర్, కార్తీక్ ముదిరాజ్ ,భావేష్ కుమార్ ,దీపక్ ముదిరాజ్ ,చైతన్య రెడ్డి,బన్నీ ల ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ దుర్గామాత మొదటి రోజు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి గా భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్య క్రమంలో తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కరుణాకర్ రెడ్డి దం పతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ,గోగు శేఖర్ రెడ్డి, ఎమ్మ భాష, బత్తుల శ్రీనివాస్ రెడ్డి, మద్ది సురేఖ రెడ్డి ,ఊరుకొండ రమాదేవి, బి అనిత రెడ్డి ,జ్యోతి రెడ్డి ,గోగు వానిరెడ్డి, ఆండాలు ,సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సాయినాధపురంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివి జన్ పరిధిలోని సాయినాథపురం కాలనీలో రూ 25 లక్షల అంచనా వ్యయంతో నిర్మించ నున్న సీసీ రోడ్డు పనులకు సోమవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే తన ప్రథమ లక్ష్యమన్నారు. సాయినాథా పురం తదితర కాలనీల్లో వర్షాకాలంలో ఎదురయ్యే రవాణా ఇబ్బందులను తొలగించేందుకు ఈ రోడ్డు పనులు ఎంతో ఉపయోగ పడతాయ న్నారు. అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భాగ్య నందరావు, మహ్మద్ ఉస్మాన్, అమీనుద్దీన్, ఆదినారా యణ, ఉషశ్రీ, వంశీ, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, మహేష్, బుద్ధి నర్సింగ్ రావు, గౌలీకర్ దినేష్, మారుతీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కూకట్ పల్లి వివేకానంద నగర్‌లో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: ఒక్కేసి పువ్వేసి చందమామ.. ఒక్కజాములాయే చందమామ.. అంటూ మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబురాలు కూకట్ పల్లి వివేకానంద నగర్ లో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని ఎస్ పిజి ఎలైట్ లోనీ ఆడపడుచులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం ఎస్ పిజి ఎలైట్ వద్ద బతుకమ్మలను ఒకచోట చేర్చి ఆట, పాటలతో సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు.



కూకట్ పల్లి డివిజన్ హెచ్ఎల్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# ఓల్డ్ పెన్షన్ దారుల ఆందోళన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆర్థిక బిల్లుతో కలిపి వాలిడేషన్ ఆఫ్ పెన్షన్ బిల్లును ప్రవేశపెట్టి, పెన్షన్లను ఎత్తివేసే కుట్రకు తెర లేపినందున నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ తరపున ఖండిస్తున్నామని అన్నారు. సోమవారం బషీర్ బాబు ప్రెస్ క్లబ్ లో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎన్ సోమయ్య , కోశాధికారి అర్జున్ లు మీడియాతో మాట్లాడారు. పెన్షన్ రద్దు బిల్లును పార్లమెంటు ఉభయ సభల్లో ప్రవేశపెట్టి చట్టాన్ని చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన చెందారు. ఈ కుట్రలు మానుకోవాలని గతంలో తాము ప్రధానమంత్రి మోడీకి ఎంపీల ద్వారా వినతిపత్రాలు పంపించామని తెలిపారు. గత 18 నెలలుగా తమ డీఏ ను ఆపడం, సీనియర్ సిటిజన్స్ కు ఉన్న 40 శాతం రైల్వే కన్స్ట్రక్షన్ ఎత్తివేత, ఈపీఎఫ్ కు కనీస పెన్షన్ ను రూ .9000 కు పెంచడం, బ్యాంకు పెన్షనర్ల పెన్షన్ను అప్డేట్ చేయడం, ఎం పి ఎస్ , యుపిఎస్ ను రద్దు చేయాలని, ఓ పి ఎస్ ను తిరిగి అమలు చేయాలని, ఎనిమిదో వేతన కమిషన్ను వెంటనే నియమించాలని వినతి పత్రంలో తెలిపామని అన్నారు. ప్రభుత్వ నిర్ణయం మారకుంటే వచ్చే నెల 10న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ప్రధానమంత్రి, రాష్ట్రపతి, ప్రధాన న్యాయమూర్తులకు తమ డిమాండ్ల వినతి పత్రాలను సమర్పిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు యుగంధర్, వైస్ చైర్మన్ రామచంద్రుడు, ప్రధాన కార్యదర్శి శివలింగం, అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ భార్గవ్ చారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్దాస్ తదితరులు పాల్గొన్నారు.

## రియల్టర్ జె ఎస్ ఆర్ కంపెనీ సీఎండీని శిక్షించాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కమిషన్ డబ్బులు దాదాపు పది కోట్లు ఇవ్వకుండా మోసం చేసిన రియల్టర్ జె ఎస్ ఆర్ కంపెనీ సిఎండి జడపల్లి నారా యణ రావును కఠినంగా శిక్షించాలని కొయ్యల సరిత డిమాండ్ చేశారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఆమె సోమవారం వీ ం డి యా తో మాట్లాడారు. 2022లో కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గా చేరాను అన్నారు. అప్పటినుంచి తాను అమ్మిన ప్లాట్స్ డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారని ఆవేదన చెందారు. 2022 సెప్టెంబర్ లో ఉస్మానియా పోలీస్ స్టేషన్లో కంపెనీ హెచ్ ఆర్ మేనేజర్ సారికపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆమెపై సెక్షన్ 420 కింద కేసు నమోదు చేశారని అన్నారు. ఈ సమయంలో తన వద్ద ఉన్న కస్టమర్ల డేటాను అక్రమంగా తీసుకొని తమ వ్యాపారాన్ని చేసుకున్నారని చెప్పారు. కనుక జి ఎస్ ఆర్ కంపెనీ ద్వారా జరిగిన నష్టాన్ని తనకు ఇప్పించాలని డిమాండ్ చేశారు. దీనికి కారణమైన కంపెనీ సీఎండీ, హెచ్ఆర్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు విజ్ఞప్తి చేశారు.



బతుకమ్మతో చిన్నారి సాన్వీ



బతుకమ్మతో చిన్నారి అధ్య

# క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం : ఎమ్మెల్యే వివేకానంద



దుండిగల్ మేజర్ న్యూస్ : క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని కల్గిస్తాయని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. సోమవారం మెదక్ జిల్లా జిన్నారం మండలం వావిలాలలో నూతనంగా ఏర్పాటు చేసిన అంజన క్రికెట్ గ్రౌండ్ - కింగ్స్టన్ క్రీడా మైదానాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు క్రీడల్లో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి మంచి గురువు, ఇలాంటి క్రీడమైదానాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణ యాదవ్, సుధాకర్ రెడ్డి, అరుణ నాగరాజు, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అమరం గోపాల్ రెడ్డి, జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, అధ్యక్షులు సంజీవ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి యాదవ్, పాక్స్ మాజీ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, సీనియర్ నాయకులు మోర గోపాల్, భీమ్ సింగ్ నాయక్, జగన్ నాయక్, కనకాచారి, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో "సిటీ అండర్ సీజ్" అలియన్స్ అద్భుతం, 11 రోజుల షాపింగ్ ఉత్సవం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : నెక్సస్ హైదరాబాద్ మాల్ తన 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నగర వాసుల కోసం వినూత్నమైన వినోదం మరియు భారీ షాపింగ్ ఉత్సవాన్ని ప్రారంభించింది, "సిటీ అండర్ సీజ్" పేరుతో దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా అనిమాట్రానిక్ అలియన్స్ ఇన్‌స్టాలేషన్‌ను అక్టోబర్ 31 వరకు అందుబాటులో ఉంచి జీవంతమైన విదేశీయుల ఆకృతులు, అన్య గ్రహ వృక్షాలు, దాడి జరుగుతున్న నగర దృశ్యాలు, వినూత్న విధ్వంస జోన్లు, ప్రత్యేకంగా అలియన్స్ రైడ్‌తో సందర్శకులకు రోమాంచిత అనుభవాన్ని అందిస్తుండగా టికెట్లు ప్రవేశానికి రూ.199 నుండి రూ.599 వరకు, వర్క్‌షాపులకు రూ.299 నుండి రూ.699 వరకు నిర్ణయించి ముఖ చిత్రకళ, మేక్ యువర్ ఓన్ ప్లానెట్, కీచెయిన్ మేకింగ్, మట్టి పెయింటింగ్, కాన్వాస్ పెయింటింగ్ వంటి వినోదాత్మక వర్క్‌షాపులను నిర్వహిస్తోంది, అలాగే సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు జరగనున్న 11 రోజుల షాపింగ్ ఫెస్టివల్‌లో ఒక లగ్జరీ కారు, 11 స్మార్ట్‌ఫోన్లు, 11 ప్రీమియం గడియారాలు, 121 వెండి నాణేలు, 11 బంగారు నాణేలు, 11 గేమింగ్ హాంపర్లు, 11 హోమ్‌సెంటర్ హాంపర్లు బహుమతులుగా అందించబడుతుండగా ప్రతిరోజు, వారానికి, నెలకు, బంపర్ డ్రాల ద్వారా లక్కీ విన్నర్లకు బహుమతులు అందించబడటంతో పాటు ప్రతి కొనుగోలు దారుడికి గోల్డ్, సిల్వర్, ఎలక్ట్రానిక్స్, యుటిలిటీ గిఫ్ట్ వంటి హామీ రివార్డులు సిద్ధంగా ఉన్నాయి.

# తెలంగాణ రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ద్వారా రెండు ఆర్థిక సంక్షేమ పథకాల్లో లబ్ధికి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం-ఇలియాస్ అహ్మద్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కింద రెండు ముఖ్యమైన ఆర్థిక సహకారంను అందించే సంక్షేమ పథకాలకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లను ప్రారంభించినట్లు హైదరాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఇలియాస్ అహ్మద్ ఓ ప్రకటనలో తెలిపారు. రూ.26కోట్ల వ్యయంతో ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా యోజన, చిన్న వ్యాపారాలను స్థాపించేందుకు 5వేల మంది అర్హతగల మైనార్టీ మహిళా లబ్ధిదారులకు రూ.50వేల వరకు ఒకేసారి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. అదేవిధంగా రేవంత్ అన్నా కా సహారా మిస్కీ నో కే లియే,ఫకీర్,దూదేకుల,ఇతర దుర్భల ముస్లీం వర్గాల సభ్యులకు ఒక్కొక్కరికి రూ.లక్ష విలువైన మోపెడ్‌లు,బైక్‌లు లేదా ఈ-బైక్‌లను అందిస్తుంద న్నారు. ఈ పథకం మైనారిటీ కేంద్రీకృత జిల్లాల్లో 500 మంది లబ్దిదారులను తగిన లక్ష్యంగా చేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకానికి మొత్తం రూ.5కోట్లు కేటాయించడం జరిగింద న్నారు. ఈ పథకాలను మైనార్టీల అభ్యున్నతికి, సాధికారత,సంక్షేమం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ,జీవనోపాధిని మరింత ప్రోత్సహించడానికి ,వారిని స్వయం స్థిరత్వం,స్వావలంబనగా మార్చేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ పథకంలో లబ్దిదారులుగా గుర్తించేందుకు 21నుంచి 55 సంవత్సరాలలోపు మధ్య వయస్సుగలవారే తగిన అర్హులన్నారు. గ్రామీణ ప్రాంతాలకు రూ.1.5 లక్షలకంటే తక్కువ,పట్టణ ప్రాంతాలకు రూ.2లక్షలకంటే తక్కువ వార్షిక ఆదాయం క లిగి ఉండాలని,కనీస విద్య 5వ తరగతిఅని,ప్రతి ఇంటికి ఒకే గ్రాంట్ ఉంటుందని,దరఖాస్తుదారుడు గత ఐదు సంవత్సరాల్లో మైనారిటీ ఫైనాన్స్‌కార్పొరేషన నుంచి ఏలాంటి సహాయం పొంది ఉండకూడ దన్నారు. తప్పనిసరిగా పత్రాలతో ఆధార్,ఓటర్ ఐ.డి.,రేషన్‌కార్డు,ఆదాయ ధృవీకరణ పత్రంను జతపర్చువల్సి వస్తుందన్నారు. రిజిస్ట్రేషన్లు ప్రారంభించబడినట్లు, దరఖాస్తులను సెప్టెంబరు,19వ తేదినుంచి అక్టోబరు,6వ తేదివరకు ఆన్‌లైన్ పోర్టల్‌ద్వారా మాత్రమే ఆన్‌లైన్‌లో సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియాస్ అహ్మద్ ఓ ప్రకటనలో తెలిపారు.

# జైత్రయాత్రగా 'విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర!! '-విశ్వనాధుల పుష్పగిరి

- 1500 కి.మీ పాదయాత్ర!!
- ఇటీవలే 450కి.మీలు మొదటి దశ పాదయాత్ర పూర్తి!!(ఎల్‌బీనగర్ నుండి బ్రహ్మంగారి మఠం వరకు)



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ విశ్వబ్రాహ్మణ చైతన్యయాత్ర విజయవంతంగా సాగుతుంది. విశ్వకర్మల సాంస్కృతిక సామాజిక సాధికారత, రాజకీయ చైతన్యం,ఆర్థిక స్వావలంబనకై ఈ చైతన్యయాత్ర నిర్వహిస్తున్నట్లు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వ్యవస్థాపకులు విశ్వనాధుల పుష్పగిరి పేర్కొన్నారు. ఆదిలాబాద్ నుండి అసెంబ్లీ వరకు 1500కి.మీల మహాపాదయాత్ర నిర్వహిస్తున్నారు పుష్పగిరి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నిపార్టీలు విశ్వకర్మలకు 400 స్థానాలు కెటాయించాలని ఆయన కోరారు. విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ తక్షణమే ఏర్పాటు చేసి, నిధులు , విధులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. విశ్వకర్మ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని కోరారు. నామినేటెడ్ పోస్టుల్లో విశ్వకర్మలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. విశ్వబ్రాహ్మణుల కులవృత్తులపై అక్రమ పోలీసు దాడులను అరికట్టాలని ఆయన డిమాండ్ చేసారు. విశ్వకర్మ మహిళల సాదికారతకై 10లక్షల వడ్డీలేని రుణాలను ఇవ్వాలని సూచించారు. ఈ యాత్ర ఏకధాటిగా 63 రోజులు సాగుతుందని తెలిపారు. ఆదిలాబాద్ గుడి హత్నూర్‌లో ఈనెల 17న ఈ యాత్ర ప్రారంభమైంది, ఇచ్చోడ నేరేడి గొండ, నిర్మల్, ఖానాపూర్ మీదుగా రాఘవపేట వరకు ఈ యాత్ర చేరుకుంది. కోరుట్ల, జగిత్యాల, కొండగట్టు, కనీంనగర్,కొత్తపల్లె, హుస్నాబాద్, ఎల్కతుర్తి వరంగల్‌కు ఈనెల 30 వరకు ఈ యాత్ర చేరుకుంటుందని విశ్వనాధుల పుష్ఫగిరి తెలిపారు. నవంబర్20న అత్తాపూర్ నుండి అసెంబ్లీకు ఈ యాత్ర చేరుకుంటుందని, ముగుంపు సభ ఉంటుందని పుష్పగిరి తెలిపారు. ఈ యాత్రను విశ్వకర్మలు జయప్రదం చేయాలని కోరారు. యాత్ర సాగే ప్రతి జిల్లాలకు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ కన్వీనర్లను నియమించామని తెలిపారు. కూరెళ్ళ శివరామ్ ఆచార్య,సొల్లేటి ప్రభాకరాచారి, కొండోజు ప్రవీణ్‌కుమార్, ఆమంచ శివ ఆచారి, , వడ్ల కమలాకరాచారి, ముదిగంటి త్రినాథ్ చారి -చైతన్యయాత్రను సమన్వయం చేస్తున్నారు ఎల్‌బీ నగర్ నుండి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం వరకు ఇటీవలే 450కి.మీ పాదయాత్రను పూర్తిచేసారు విశ్వనాధుల పుష్పగిరి . ఈ యాత్ర 2వది 1500కి.మీ కావడం విశేషం!!

# బ్రహ్మీగా దర్శనమిచ్చిన శారదాంబ



నల్లకుంట, మేజర్ న్యూస్: శారదా శరన్నవరాత్రి మహోత్సవాల్లో సోమ వారం నల్లకుంట లోని శంకరమ ఠంలో శారదాంబ బ్రహ్మీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం వేద మంత్రాలతో కలశ స్థాపన కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.ఈ కార్యక్రమంలో శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి, పలువురు పుర ప్రముఖులు పాల్గొన్నారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నల్లకుంట సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# అక్టోబర్5 వరకు అందుబాటులో ఉండే నవరాత్రి స్పెషల్ థాళీ పరిచయం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఈ నవరాత్రి సందర్భంగా సోషల్ హైదరాబాద్ ప్రజలకు ప్రత్యేక ఆనందం అందిస్తోంది. జూబ్లీహిల్స్ అందించిన వివరాలు ప్రకారం సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 5 వరకు అందుబాటులో ఉండే నవరాత్రి స్పెషల్ థాళీను పరిచయం చేసింది. ఈ థాళీలో వ్రతకాలపు ప్రత్యేక వంటకాలు %-% ఆలూ జీరా, టమోటో గ్రేవీలో పనీర్, మఖానా, సమక్ రైస్, ఫలహారి పూరీ, సబ్బుకీ వడ, సబ్బుకీ ఖీర్, పాపడ్ వంటి వంటకాలను రుచికరంగా, సమృద్ధిగా అందిస్తున్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో పంచుకొని ఆనందించేలా ఈ థాళీని ప్రత్యేకంగా రూపొందించారు. సోషల్ ఎల్లప్పుడూ సంప్రదాయాన్ని తన ప్రత్యేకతతో కలిపి వినూత్నంగా అందించడంలో ముందుంటుంది. ఈ నవరాత్రి స్పెషల్ థాళీ కూడా అదే తరహాలో, భక్తి-ఆనందాల మేళవింపుతో హైదరాబాదీలకు కొత్త అనుభూతిని అందిస్తోంది.

# ఘనంగా వీహెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్ జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్ పీఎస్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు వినయ్ పుట్టినరోజు వేడుక సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం వద్ద ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, జిల్లా ఇన్చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు కేశపాగా రామచంద్ర మాదిగలు హాజరై వినయ్ ని శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్ష లు తెలిపారు.ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్ పీఎస్) ఆధ్వర్యంలో విక లాంగుల సమస్యల పరిష్కారానికి రాజీ లేని పోరాటం చేస్తున్నానని తెలిపారు. భవిష్యత్ లో కూడా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సహాకారంతో వికలాంగుల పెన్షన్ దారుల సమస్యలపైన పోరాడుతానని ఆయన చెప్పారు. తనను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు అందజేసిన ప్రతి ఒక్కరికి వినయ్ దన్యవాదాలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, హైదరాబాద్ జిల్లా నాయకులు విజయరావు మాదిగ, శ్రీనివాస్, ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకులు మనో హర్, కృష్ణమూర్తి, ఎన్.శాంతాబాయి, ఎల్. సోను, రజిత, జ్యోతి, మౌజెస్, కె బి జయ హరి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో 'సిటీ అండర్ సీజ్' ప్రారంభం

## - 11 రోజుల షాపింగ్ ఫెస్టివల్ కూడా



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: నెక్సస్ హైదరాబాద్ మాల్ 'సిటీ అండర్ సీజ్' పేరుతో సౌత్ ఇండియాలో మొదటి సారి యానిమాట్రానిక్ ఎలియన్స్ ఇన్‌స్టాలేషన్‌తో కస్టమర్లకు సరికొత్త అనుభూతిని అందించనుంది. దీనికి సంబంధించిన ప్రకటన జూబ్లీహిల్స్‌ఇ లో సోమవారం విడుదల చేసారు. అక్టోబర్ 31వ తేదీ వరకు ప్రజలకు అందుబాటులో ఉండనుంది. ఇందులో లైఫ్-సైజ్ ఎలియన్స్, ఎలియన్ ఫ్లోరా, సిటీ స్కైలైన్‌లపై దాడులు, డిస్ట్రక్షన్ జోన్‌లు, ఎలియన్ రైడ్ వంటి వినోద కార్యక్రమాలు కలవు. ఇది ఈ ప్రాంతంలో మొదటిసారిగా కస్టమర్ల ముందుకు వచ్చిన ప్రత్యేక వినోదం. ప్రవేశ రుసుం రూ.199 నుంచి రూ.599 మధ్య ఉంది. థీమ్ వర్క్‌షాప్‌లు (ఫేస్ పెయింటింగ్, 'మేక్ యువర్ ఓన్ ప్లానెట్', కీచైన్ మేకింగ్, క్లే పెయింటింగ్, కాన్వాస్ పెయింటింగ్) రూ. 299 నుంచి రూ.699 మధ్య ఉంది. నెక్సస్ హైదరాబాద్ మాల్ 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 11 రోజుల షాపింగ్ ఫెస్టివల్‌ను ప్రారంభించింది. ఈ ఫెస్టివల్ ఈనెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు ఉంటుంది. కస్టమర్ల కోసం అనేక బహుమతులు సిద్ధంగా ఉన్నాయి. ఒక లగ్జరీ కార్, 11 స్మార్ట్‌ఫోన్లు, 11 ప్రీమియం వాచీలు, 121 వెండి నాణేలు (10 గ్రాములు, రోజుకు 11), 11 బంగారు నాణేలు (1 గ్రాము, రోజుకు 1), 11 గేమింగ్ హాంపర్లు, 11 హోమ్ సెంటర్ హాంపర్లు కలవు. ఈ పండుగ ఉత్సాహాన్ని పెంచడానికి వినియోగదారులు డైలీ, వీక్లీ, మంత్లీ బంపర్ డ్రాల్లో పాల్గొని పై బహుమతులు గెలుచుకునే అవకాశం ఉంటుంది. అదనంగా గోల్డ్, సిల్వర్, ఎలక్ట్రానిక్స్, యుటిలిటీ గిఫ్ట్ వంటి బహుమతులు కూడా గెలుచుకోవచ్చు.

# ప్రేమ కుమార్ ముదిరాజ్ పార్థివదేహానికి నివాళులర్పించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :బాలానగర్ డివిజన్ బిఆర్ఎస్ మహిళా నాయకురాలు స్వాతి ముదిరాజ్ మామ ప్రేమ్ కుమార్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం స్వర్గస్తులైనారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఫతేనగర్ లోని స్మశాన వాటికకు చేరుకుని అంతక్రియలో పాల్గొన్నారు. ప్రేమ్ కుమార్ పార్థివ దేహానికి రాజేశ్వరరావు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రేమ్ కుమార్ మృతి పట్ల సంతాపం తెలియజేశారు.

# చెట్లకు మూలలు కొట్టడం, బ్యానర్లు కట్టడం వంటివి చేయడం దుర్మార్గం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజలందరికీ ప్రాణవాయులందిస్తున్న చెట్లను వారి స్వలాభం కోసం ప్రకటనల బోర్డ్లను చెట్లకు మూలలు కొట్టడం, బ్యానర్లు కట్టడం వంటివి చేయడం దుర్మార్గమైన చర్య అని కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మాధవరం కాంతారావు పేర్కొన్నారు. వివేకానంద నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు వంశీ రెడ్డి ఆధ్వర్యంలో సేవ పక్వార్ కార్యక్రమాలలో భాగంగా వివేకానంద నగర్ డివిజన్ లో ఉన్నటువంటి చెట్లకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వాటికి కొట్టిన మేకులను, చెట్లకు చుట్టిన వైర్లను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి పర్యావరణం కాపాడడానికి చెట్లు ఎంతోగానో దోహదపడుతున్నాయని వాటిని ఇలా నాశనం చేయడం మంచి పద్ధతి కాదని ఇప్పటికైనా ప్రతి ఒక్కరు వాటిని కాపాడుతూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. గతంలో వచ్చిన కరోనా వ్యాధితో సరైన ప్రాణవాయువు



అందకపోవడం చేత ఎంతోమంది ప్రాణాలు విడిచారని అలాంటి ఘటనలను పునరావృతం కావద్దు అంటే చెట్లను పరిరక్షించి కాలుష్యాన్ని తగ్గించాలి వారు పిలుపునిచ్చారు.

## 'మాజీ డిఎస్పీ నళిని ఆరోగ్యం మెరుగుపడాలి' : బండారు దత్తాత్రేయ

### ఫోన్‌లో పరమార్శించిన మాజీ గవర్నర్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణ ఉద్యమకారిణి మాజీ డీఎస్‌పి నళిని ని పరమార్శించారు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఆమె ఆరోగ్యపరిస్థిని ఫోన్లో అడిగి తెలుసుకున్నారు. నళిని అనారోగ్యంతో బాధపడుతుందనే వార్త పత్రికల్లో , సోషల్ మీడియాలో చూసి తెలుసుకున్న దత్తాత్రేయ నళిని కోలుకుని,సంపూర్ణ ఆరోగ్యవంతురాలు కావాలని, ప్రధాని మోడికి తాను ఈ విషయం తెలియజేస్తానని ఫోన్‌లో నళిని పరమార్శించి పేర్కొన్నారు. నళిని చేస్తున్న ఆధ్యాత్మిక సేవ గొప్పదని సమాజానికి మన వేదాలు, యజ్ఞాల విశిష్టతను నళిని ప్రచారం చేయడం స్ఫూర్తివంతంగా ఉందని కొనియాడారు దత్తాత్రేయ. ఫేసుబుక్‌లో మరణవాంగ్మూలమంటూ నళిని పెట్టిన పోస్టుకు మాజీ గవర్నర్ దత్తాత్రేయ స్పందించారు. రుమటాయిడ్ ఆర్థరైటిస్ కీళ్ళ సమస్యతో గత 8యేళ్లుగా నళిని బాధపడుతున్నట్లు ఫేసుబుక్‌లో నళిని పోస్టు చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది.

# 'ప్రజల్లో నిలిచి వెలిగే కవి బోయిభీమన్న' ః హైమవతి భీమన్న



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఏపీ ప్రభుత్వం సాహితీదిగ్గజం బోయి భీమన్న పురస్కారాన్ని ప్రతియేటా సాహిత్యంలో కృషిచేస్తున్న లబ్దప్రతిష్టులకు ప్రదానం చేయడం గొప్ప విషయమని రచయిత్రి భీమన్న సతీమణి హైమవతి భీమన్న పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం, సృజనాత్మక సమితి ఆధ్వర్యంలో విజయవాడలో ప్రముఖ కవి పద్మభూషణ్ డా. బోయి భీమన్న 114వ జయంతి సభను నిర్వహించారు.శతాధిక గ్రంథకర్త జీవీ పూర్ణచందుకు బోయిభీమన్న పురస్కారం ప్రదానం చేసారు.ఘనంగా సత్కరించి రూ.2లక్షల నగదు పురస్కారాన్ని ప్రదానం చేసారు.మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు.బోయి భీమన్న సతీమణి ప్రముఖ రచయిత్రి గాయని హైమవతి భీమన్న ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. దళిత, మానవసంబంధాలపై, అంబేద్కర్ ఆశయాలను సాహిత్యంలో ప్రతిఫలింపచేసి సామాజిక రుగ్మతలను పారద్రోలేందుకు బోయిభీమన్న కృషిచేసారని, మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.హైమవతి భీమన్న తెలుగు సాహిత్యంలో ఓ మైలురాయి అని ప్రజల హృదయాల్లో చిరకాలం నిలిచివెలిగే సూర్యుడు అని హైమవతి భీమన్న పేర్కొన్నారు.మధుగీత, బోయిభీమన్న కుటుంబసభ్యులు , సృజనాత్మక సమితి ఆర్.మల్లికార్జునరావు పాల్గొన్నారు. ఈ మేరకు హైమవతి భీమన్న ఈ వివరాలను తెలిపారు.

# మహేందర్ యాదవ్‌కు సత్కారం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర సదర్ ఉత్సవ సమితి అధ్యక్షునిగా మైల్కోల్ మహేందర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సదర్ ఉత్సవాల సమన్వయ సమితి(52 సంఘాలు)లో మహేందర్ యాదవ్‌ను ఆత్మీయంగా సత్కరించారు.అఖిల భారత యాదవ మహాసభ ముషీరాబాద్ నియోజకవర్గం సీనియర్ నాయకుడు మార్క రమేశ్‌కుమార్ యాదవ్ ఆధ్వరయలో ఈ సత్కారం జరిగింది.

# జీపియల్ మీడియా వార్షికోత్సవం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ -టీ.జీ.ఎఫ్.డీ.సీ సౌజన్యంతో శ్రీకృష్ణరాయబారం శయన దృశ్యం , గయోపాఖ్యానం యుద్ధఘట్టం,సత్యహరిశ్చంద్ర కాటిసీను -ప్రదర్శించారు. అంజుబాబు, సురేంద్రనాథ్,సోమరస్వామి చౌదరి, లక్ష్మీనాయుడు, చాగంటి సాయిలక్ష్మి తమ నటనతో మెప్పించారు. డా.నామాచంద్రబాబునాయుడు సంగీతం అందించారు. జీపియల్ మీడియా వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.మద్దికొండ కీర్తన కూచిపూడి ప్రతిభావంతంగా సాగింది. ఈ వేడుక భారత వికాస పరిషత్‌లో జరిగింది.

# బతుకమ్మ వేడుకలు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ది మదర్స్ ఇంటిగ్రల్ స్కూల్(విద్యానగర్)లో బతుకమ్మ వేడుకలు ఘనగా నిర్వహించారు. టీచర్స్ సందడి చేసారు

# విజేతలకు బహుమతి ప్రదానం




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : మోడీ పుట్టినరోజును పురస్కరించుకుని అభ్యుదయ హైస్కూల్(గాంధీనగర్ డివిజన్)విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను, మెమెంటోలను ప్రదానం చేసారు. ఏ.వినయ్‌కుమార్(బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్) బహుమతులను అందించారు. స్కూల్ ప్రిన్సిపాల్ శైలజారామ్‌తో పాటు టీచర్స్ నాగలక్ష్మి,రచన పాల్గొన్నారు.

# ప్రజావాణికి 156 విన్నపాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : సోమవారం జీహెచ్ఎంసీ వ్యాప్తంగా నిర్వహించిన ప్రజావాణి' కి మొత్తం 156 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంకు మొత్తం 66 విన్నపాలు రాగా, జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 90 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 29, శేరిలింగంపల్లి జోన్ లో 28, ఎల్బీనగర్ జోన్ లో 15, సికింద్రాబాద్ జోన్ లో 10, చార్మినార్ జోన్ లో 6, ఖైరతాబాద్ జోన్ లో 2 ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 66 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 38, ఇంజనీరింగ్ 9, రెవెన్యూ 4, అడ్మిన్, విజిలెన్స్ విభాగాలకు 3 చొప్పున, యుబిడి విభాగానికి 2, ట్రాన్స్ పోర్ట్, ఎస్టేట్, హెల్త్ విభాగాలకు ఒకటి చొప్పున విన్నపాలు రాగా, టెలీఫోన్ ద్వారా 4 ఫిర్యాదులు అందాయి. ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించిన జిహెచ్ఎంసి అధికారులు సత్వర పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులకు అందజేశారు.జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆడిషనల్ కమిషనర్లు రఘు ప్రసాద్, వేణుగోపాల్, సత్యనారాయణ, సి సి పి శ్రీనివాస్, విజిలెన్స్ డి.ఎస్.పి నర్సింహా రెడ్డి, మెయింటెనెన్స్ చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, ఇరిగేషన్ సిఈ నిత్యానంద, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు జిల్లా అధికారులు వెంటనే స్పందించాలి

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చి ప్రజావాణిలో అందజేసిన దరఖాస్తులను సత్వరమే జిల్లా అధికారులు స్పందించి పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు హరిచందన దాసరి సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజలనుంచి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి తక్షణమే పరిష్కరించేందుకు శాఖలవారిగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వికలాంగులు,వయో వృద్ధులు వాట్సాప్ నెంబర్‌ద్వారా వచ్చే అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,సి.ఎం. ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తుల పురోగతిపై ఆమె సమీక్షించి, పెండింగ్‌లోఉన్న అర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి, వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజా వాణిలో 167 అర్జీలు వచ్చినట్లు,వాటిని సంబంధిత అధికారులకు పంపించి,వాటి పరిష్కరానికి కృషి



చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం, సి.పి.ఓ. డా. సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకటి, హౌసింగ్ పి.డి.ఆశోక్ చక్రవర్తి,బి.సి.,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ అధికారులు జి. ఆశన్న,కోటాజీ,ప్రవీణ్, ఇలియాస్ అహ్మద్ ,జి.ఎం. ఇండస్ట్రీస్ పవన్‌కుమార్, కలెక్టరేట్ ఇన్‌ఛార్జీ ఏ.ఓ. విజయలక్ష్మితోపాటు వివిధ శాఖల అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



ఉప్పల్, మేజర్‌న్యూస్ : ఐటి పరిశ్రమల శాఖ జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబును మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డితో కలిసి మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ కాలనీకీ ఎదురుగా,ఎన్ఎఫ్‌సి కంపెనీ ప్రహరీగోడను అనుకొని ఉన్న టిఎస్ఐఐసికి సంబంధించిన మల్లాపూర్ గ్రామ సర్వే నెం 44, 45 లోని ఎన్ఎఫ్‌సి వారు వదిలినటువంటి నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలము కబ్జాలకు గురవుతున్నది, ఇట్టి స్థలాన్ని అప్పట్లో టిఎస్ఐఐసి మౌలాలి ఐఎల్ఎ వారికీ ప్రభుత్వం వారు అప్పగించడము జరిగింది అని ఆయన అన్నారు.ఇట్టి నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకొని స్థానిక కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాలు మరియు పార్కును అభివృధి చేస్తే స్థానిక ప్రజలకు చాల ఉపయోగకరంగా ఉంటుందని, స్థానిక ప్రజల కోరిక మేరకు తమరిని కోరడమైనది అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు తెలిపారు.ఎన్ఎఫ్‌సికి అనుకోని కడుతున్న ప్రవారీ ఆపాలని కోరారు.వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గారిని, రాచకొండ సీపీ గారి కి ఫోన్ చేసి పనులు ఆపాలని ఆదేశించడం జరిగింది.సానుకూలంగా స్పందించడం తో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోదాసు లక్ష్మి నారాయణ, నాగరం బాబు , దుర్గయ్య, బాలు నాయక్ శంకర్ నాయక్, రవి గంగాధర్, రమణ మరియు బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు ఇంకా ఎప్పుడు ఇస్తారు...? : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బతుకమ్మ పండుగ వచ్చింది..వాడ వాడ మహిళలు బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్నారు. త్వరలో దసరా పండగ కూడా వస్తుంది. ఇంకా బతుకమ్మ చీరలు ఎప్పుడు పంపిణీ చేస్తారని మల్కాజిగిరిలో మహిళలు నన్ను అడుగుతున్నారని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ డీసీ జకియా సుల్తానాను అడిగారు. సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో డీసీ జకియా సుల్తానా అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మానికి హజరైనారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, వివిధ సమస్యలను ప్రజావాణి లో అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. ఇటీవల వర్షాలు విపరీతంగా కురుస్తుండటం తో పలు కాలనీలలో సమస్యల ఎదురవుతు న్నాయని, వీటి పరిష్కారానికి అవసరమైన హైడ్రా సిబ్బందిని పెంచాలని కోరారు. హైడ్రా సిబ్బందిని పెంచక పోవడం వల్ల, జీహెచ్ఎంసీ తో సరైన సమన్వయం కరువ భారీ వర్షాలలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపా రు. ఎప్పటికప్పుడు కాలనీలలో వరద, బుర ద నీరు, గ్రీన్ వేస్ట్ తొలగించాలన్నారు. సీనియర్ సిటిజన్స్ కు కార్డులు మల్కాజిగిరి సర్కిల్ కార్యా లయం లోనే అందించా లని కోరారు. వీధి కుక్కల నియంత్రణకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని కోరారు. టౌన్ ప్లానింగ్ పర్మిషన్స్ మధ్య తరగతి ప్రజలకు సులభ తరం చేయాలన్నారు. ఆధార్ సెంటర్లు ఏర్పా టు కోసం చొరవ తీసుకోవాలని కార్పొరేటర్ శ్రవణ్ కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గౌలికర్ ఆనంద్, పి.ఆర్.కె శ్రీనివాస్, సంతోష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహారాజా శ్రీ అగ్రసేన్ జయంతి వేడుకలు

### హాజరైన సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్ : మహారాజా శ్రీ అగ్రసేన్ జయంతి 5149వ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, గిరీష్ సంఘీ, తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మహారాజా శ్రీ అగ్రసేన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమాజహితానికి, సమానత్వానికి కష్టపడిన మహారాజా అగ్రసేన్ ఆలోచనలను స్మరించుకుంటూ, సామాజిక న్యాయం, సహజీవన సౌహార్దం కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అగ్రసేన్ మహారాజు చూపిన మార్గం దేశ అభివృద్ధి, సౌభ్రాతృత్వం, మనస్ఫూర్తి సమానత్వానికి మార్గదర్శకం అని డిప్యూటీ సీఎం అన్నారు. శ్రీ అగ్రసేన్ మహారాజ్ జయంతి సందర్భంగా బంజారాహిల్స్ రోడ్ నెం.12 లోని ఆ మహనీయుడి విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తో పాటు,అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ఎం ఎల్ ఏ దానం నాగేందర్ పాల్గొన్నారు.

## ఇంటీరియర్ డిజైనింగ్ చాలా ప్రాచుర్యం పొందుతోంది ఎమ్మెల్యే వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఈ రోజుల్లో ఇంటీరియర్ డిజైనింగ్ చాలా ప్రాచుర్యం పొందుతోందిని, ఇంటీరియర్ వ్యాపార రంగంలో ఎస్.ఆర్. డెకర్స్, ఫాబ్రిక్స్, ఫర్నిషింగ్ చిరునామాగా ఎదగాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. సోమవారం 132 జీడిమెట్ల డివిజన్ సుచిత్ర చౌరస్తాలో ఆంజనేయులు నేత ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్.ఆర్. డెకర్స్ అండ్ ఫాబ్రిక్స్, ఫర్నిషింగ్" షోరూంను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటిని సరికొత్తగా తీర్చిదిద్దడంలో ఇంటీరియర్ పాత్ర ఎంతో కీలకమని, నేటి తరం వినియోగదారులకు అనుగుణంగా ఉత్పత్తులను తయారుచేస్తూ అందరి ఆదరాభిమానాలతో అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, కాలే గణేష్, బాల మల్లేష్, రంగారెడ్డి డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, సత్యనారాయణ, పూజారి లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై బూత్ అభివృద్ధికి సమీక్ష సమావేశం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికల పనితీరును సమీక్షిస్తూ కేంద్ర మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో బూత్ స్థాయి నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే విధానంపై సూచనలు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.గౌతమ్ రావు, జి.మోహన్ రావు, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి తోపాటు అన్ని డివిజన్ అధ్యక్షులు, ప్రాభారులు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బూత్ స్థాయి బలోపేతం ద్వారా విజయాన్ని సాధించాలనే దిశగా ఈ సమావేశం ముఖ్యంగా నిలిచింది.

# రవీంద్రభారతిలో అటుకుల బతుకమ్మ వేడుకలు

### రెండవ రోజు ఆడి పాడిన మహిళలు, కళాకారులు..

### ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ - డైరెక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 22: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు రవీంద్రభారతిలో రెండవ రోజు అటుకుల బతుకమ్మతో సందడిగా సాగాయి. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను మహిళలు ఘనంగా నింపి పాటలు పాడుతూ ఆడిపాడారు. సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే ఈ వేడుకలో మహిళల ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలో బాలబతుకమ్మ, పాటలు, నృత్యాలతో పాల్గొన్న వారంతా ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. మహిళలతో పాటు చిన్నారులు, కళాకారులు, విద్యార్థులు బతుకమ్మ చుట్టూ ఆడుతూ వాతావరణాన్ని మరింత రంజింపజేశారు. కార్యక్రమానికి సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. "బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే ఉత్సవం. తల్లిదనాన్ని, సహజసిద్ధతను, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే ఆచారంగా ఇది నిలుస్తుందని అన్నారు. తెలంగాణకు మాత్రమే సొంతమైన పండుగలు బతుకమ్మ, బోనాలు అని గుర్తుచేశారు. పూలను పూజిస్తూ జరుపుకునే పండుగ బతుకమ్మ అని డైరెక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాహిత్య అకాడమీ కార్యదర్శి బలాచారి, భాషా సాంస్కృతిక శాఖ ఫీల్డ్ ఆఫీసర్ పి.నర్సింహులు, సూపరింటెండెంట్ కె. ప్రసాద్ బాబు, జే. శ్రీనివాస్, హేమలత, సరోజినీ, స్రవంతి, రవి, లతో పాటు భాషా సాంస్కృతిక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అందమైన పెళ్లికూతురుని అందుకోవడానికి ఎందరో....

### ● జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల హీట్ తారస్థాయికి ● కాంగ్రెస్‌లో అంతర్గత లొల్లి - ప్రత్యర్థి పార్టీల వ్యూహాలు వేగం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: రాజధాని హృదయం జూబ్లీహిల్స్. ప్రతిష్టాత్మకమైన ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నిక వాతావరణం రోజురోజుకూ వేడెక్కుతోంది. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ లోపలి విభేదాలు, మరోవైపు బీజేపీ, బీఆర్ఎస్ దూకుడు ప్రచారం %-% ప్రజల్లో ఉత్సుకత పెంచుతున్నాయి.

**కాంగ్రెస్‌లో లొల్లి - ఆశావహుల మధ్య యుద్ధం..** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ బలమైన ఓటు బ్యాంక్ కలిగి ఉన్నప్పటికీ, అంతర్గత విభేదాలు పార్టీకి పెద్ద తలనొప్పిగా మారాయి. టికెట్ కోసం పోటీ పడుతున్న వర్గాలు ఓపెన్‌గా విమర్శలు చేసుకుంటూ రావడం పరిస్థితిని మరింత క్లిష్టం చేసింది. పాత సీనియర్ నేతలు ఒకవైపు, కొత్తగా ఎదగాలనుకునే ఆశావహులు మరోవైపు నిలబడి, ఆంతర్యుద్ధం రహస్యమేమీ కాకుండా బహిరంగం అవుతోంది.

పార్టీ గాలంలోనే "మనిషిని గెలిపించాలా? లేక వర్గాన్ని గెలిపించాలా?" అనే చర్చ జోరుగా సాగుతోంది. దీనివల్ల ఓటర్లలో కూడా సందేహాలు పెరుగుతున్నాయి.

**ప్రజల్లో గుసగుసలు -అభివృద్ధే కావాలి..** జూబ్లీహిల్స్ ఓటర్లు మాత్రం వేరే కోణంలో ఆలోచిస్తున్నారు. "మాకు శాశ్వత అభివృద్ధి కావాలి, నీరు, రోడ్లు, వరద సమస్యలకు పరిష్కారం కావాలి. ఎవరు గెలుస్తారన్నది రెండో విషయం" అని వారు అంటున్నారు. ఇళ్లలోకి వరద నీరు వచ్చి ముంచెత్తుతున్న కృష్ణానగర్, యూసుఫ్‌గూడ, వెనుకబడిన బస్తీలు ప్రజల అసంతృప్తిని బహిర్గతం చేస్తున్నాయి. **ప్రత్యర్థి పార్టీల వ్యూహాలు..** కాంగ్రెస్‌లో పెరుగుతున్న విభేదాలను బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు లాభంగా మలచుకునే ప్రయత్నంలో ఉన్నాయి. బీజేపీ -జాతీయ నాయకులను రంగంలోకి దించి ప్రచారాన్ని వేగవంతం చేస్తోంది. "కాంగ్రెస్‌లో స్థిరత్వం లేదు, మేమే ప్రత్యామ్నాయం" అని ప్రజల్లో నమ్మకం కల్పించే ప్రయత్నం. బీఆర్ఎస్ - స్థానిక నెట్‌వర్క్ బలంతో ప్రచారం సాగిస్తోంది. "మా ప్రభుత్వంలో అభివృద్ధి కనిపించింది, కొనసాగించేది మేమే" అని ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం. ప్రచార హడావిడి వీధులన్నీ పోస్టర్లతో, బ్యానర్లతో నిండిపోయాయి. సోషల్ మీడియా కూడా ప్రచారం కోసం పెద్ద వేదికగా మారింది. ఇంటి ఇంటి ప్రచారం, కార్నర్ మీటింగ్స్, రోడ్ షోలుతో వాతావరణం మరింత వేడెక్కుతోంది. ప్రతి పార్టీ "జూబ్లీహిల్స్ గెలిస్తే రాష్ట్ర రాజకీయం మారుతుంది" అని భావిస్తోంది.

రాజకీయ విశ్లేషకుల అంచనారాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు %-%"కాంగ్రెస్ లోపలి ఘర్షణలు తగ్గకపోతే ఓటు బ్యాంక్ చీలిపోతుంది.""ప్రజలు అభివృద్ధిని ప్రాముఖ్యం ఇస్తే, ఇబ్బందులు పరిష్కరించే వాగ్దానమే ఫలితాన్ని తేలుస్తుంది."

"ప్రచారం వేడి ఏ దిశలోనైనా మార్పు తీసుకురా వచ్చు." **ముగింపు - తీర్పు ప్రజలదే** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కేవలం ఒక నియోజకవర్గ పోటీ కాదు, రాష్ట్ర రాజకీయాలపై ప్రభావం చూపే యుద్ధం. అంతర్గత విభేదాలతో కాంగ్రెస్ దెబ్బతింటుందా? లేక ప్రత్యర్థులు ఆ అవకాశాన్ని అందిపుచ్చు కుంటారా? అన్నది ఓటర్ల తీర్పుపైనే ఆధారపడి ఉంది.ప్రజలు చెబుతున్నట్టే – "వాగ్దానాలు కాదు, పనులు చేసినవారే గెలవాలి."

# హైదరాబాద్‌లో భారీ గోల్ఫ్ టోర్నమెంట్




అమీర్ పేట,మేజర్ న్యూస్: భారతదేశంలో ప్రొఫెషనల్ గోల్ఫ్‌కు అధికారిక సంస్థ అయిన ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (పీజీటీఐ) ఎన్ఎస్ఎల్ లక్స్ తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ 2025ని ప్రకటించింది. ఈ టోర్నమెంట్ హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ (హెచ్జీఏ)లో సెప్టెంబర్ 23 నుంచి 26 వరకు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ విషయమై వారు మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ఈవెంట్ కోసం ఒక కోటి రూపాయల భారీ ప్రైజ్ పర్స్‌ను ప్రకటించామన్నారు.మొత్తం 123 మంది గోల్ఫర్లు పాల్గొనే ఈ టోర్నమెంట్‌కు ప్రెజెంటింగ్ పార్టనర్‌గా ఎన్ఎస్ఎల్ లక్స్, అసోసియేట్ పార్టనర్‌గా తెలంగాణ టూరిజం, హాస్పిటాలిటీ పార్టనర్‌గా ది వెస్టిన్ హైదరాబాద్ మైండ్‌స్పేస్,హోస్ట్ వెన్యూగా హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ వ్యవహరిస్తున్నాయన్నారు.2015లో ఈ టోర్నమెంట్ ప్రారంభమైనప్పటి నుంచి తెలంగాణ ప్రభుత్వం దీనికి మద్దతు ఇస్తోందన్నారు.దేశంలోని అగ్రశ్రేణి గోల్ఫ్ క్రీడాకారులతో పాటు విదేశాల నుంచి కూడా క్రీడాకారులు పాల్గొననున్నారని వెల్లడించారు. చారిత్రాత్మక గోల్కొండ కోట నేపథ్యంలో ఉన్న హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్, జాతీయ,అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు గోల్ఫ్ టూరిజానికి గొప్ప ప్రోత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. తెలంగాణ పర్యాటక శాఖ చాలా సంవత్సరాలుగా ఈ టోర్నమెంట్‌తో అనుబంధం కలిగి ఉందని,రాష్ట్రంలో గోల్ఫ్ టూరిజంను ప్రోత్సహించడానికి తమ సంఘం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని గర్వంగా ప్రకటించారు.

## నేడు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : 10 వ జాతీయ ఆయుర్వేద దినోత్సవ సందర్భంగా కింగ్ కోఠి జిల్లా ఆసుపత్రి ఆవరణలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కింగ్ కోఠి ఆయుర్వేద సీనియర్ డాక్టర్ శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి డాక్టర్ అజిత్, డిపిఎం శ్రవణ్ లతో కలిసి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ వైద్య శిబిరంలో ఉచిత పరీక్షలు, మందులు అందజేస్తామని అన్నారు. అన్ని రోగాలకు చెందిన మందులు ఉచితంగా అందజేస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో నేడు జిల్లావ్యాప్తంగా ఉన్న సీనియర్ డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. భారీ ఎత్తున రోగుల సౌకర్యార్థం ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## తాగునీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్ నగరానికి తాగునీరు సరఫరా చేసే మంజీరా ఫేజ్-2 లో కలబ్ గూర్ నుంచి హైదర్ నగర్ వరకు ఉన్న 1500 ఎంఎం డయా పీఎస్సీ పంపింగ్ మెయిన్ కు వివిధ ప్రాంతాల్లో భారీ లీకేజీలు ఏర్పడ్డాయి. ఈ లీకేజీలను అరికట్టేందుకు తేది.24.09.2025, బుధవారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు అనగా తేది.25.09.2025, గురువారం ఉదయం 6 గంటల వరకు మరమ్మతు పనులు చేపట్టనున్నారు.కావున ఈ 24 గంటలు కింద పేర్కొన్న కొన్ని ప్రాంతాల్లో లో ప్రెజర్ తో నీటిసరఫరా, మరికొన్ని ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం కలుగుతుంది. **అంతరాయం ఏర్పడే ప్రాంతాలు:** 1. ఓ అండ్ ఎం డివిజన్ 17: ఆర్సీ పురం, అశోక్ నగర్, జ్యోతి నగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, మదీనాగూడ, మియాపూర్.2. ఓ అండ్ ఎం డివిజన్ 22:లి బీరంగూడ, అమీన్ పూర్. 3. ట్రాన్స్ మిషన్ డివిజన్ 2:లి ఆఫ్ టేక్ పాయింట్స్, బల్క్ కనెక్షన్లు. 4. ఓ అండ్ ఎం డివిజన్ 6:లి ఎర్రగడ్డ, ఎస్.ఆర్.నగర్, అమీర్ పేట్. 5. ఓ అండ్ ఎం డివిజన్ 9: కేపీహెచ్ బీ కాలనీ, కూకట్ పల్లి, భాగ్యనగర్ కాలనీ ప్రగతి నగర్ కాబట్టి.. పైన పేర్కొన్న ప్రాంతాల వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోగలరని కోరడమైనది.

## వర్షపు నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకుంటా

### కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వర్షపు నీరు నిలువ ఉండకుండా చర్యలు చేపడుతు న్నామని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తెలిపారు. సోమవారం ఆమె గౌతంనగర్ డివిజన్ పరిధిలోని వాణి నగర్ లో రైల్వే పట్టాల సమీపంలోని స్థలాలలో నిలిచిన వర్షపు నీటిని పరిశీలి ంచారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..రైల్వే స్థలాలలో పాటు వర్షపు నీరు నిలుస్తున్న ప్రాంతాలను గుర్తించి వర్షపు నీరు విలువ ఉండకుండా కొత్త టనల్ వాల్స్ ఏర్పాటు చేయాలని అధి కారులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, వాణినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్పొరేటర్ సామల హేమ జన్మదిన వేడుకలు





సీతాఫలమండి, మేజర్ న్యూస్: కార్పొరేటర్ సామల హేమ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ మరియు ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. వీరి ఇరువురు కార్పొరేటర్ సామల హేమకు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండుగ వేళ జాగ్రత్త

## - ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః దసరా పండుగ సెలవులు ప్రారంభమయ్యాయి. ఈ సమయంలో సిటీ నుంచి ఊరేళ్లే ప్రజలు ఎక్కువగా ఉంటారు. ముఖ్యంగా సిటీ శివారు ప్రాంతాలైన హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో ఎక్కువగా సెటిలర్స్ ఉంటారు. ఈ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు దసరా పండుగ సందర్భంగా సొంత ఊర్లకు వెళ్తుంటారు. అలా వెళ్లే వారికి పోలీసులు పలు సూచనలు చేస్తూనే, హెచ్చరికలు జారీ చేస్తున్నారు. శివారు ప్రాంతం కాబట్టి చోరీలు జరిగే అవకాశం ఉందని, ఊరికి వెళ్లేవారు ఠాణాకు సమాచారం ఇవ్వాలని పోలీసుల విజ్ఞప్తి చేస్తున్నారు. పండుగ వేళ పారా హుషార్ ..దసరా పండుగ సమీపిస్తోంది. ఇప్పటికే సెలవులు వచ్చాయి. దీంతో చాలామంది సొంతూళ్లకు వెళ్లే బిజీలో ఉంటారు. ఇలాంటి సమయంలోనే దొంగలు రెచ్చిపోతున్నారు. పలు చోట్ల రాత్రి వేళల్లో తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడిన ఘటనలు లేకపోలేదు. ఇటీవల సాధారణ చోరీలు చేసే నిందితులతో పాటు జల్సాలకు అలవాటు పడి డబ్బుల కోసం దొంగతనాలకు పాల్పడుతున్న వారిని కూడా పోలీసులు గుర్తించారు. దీంతో పండుగ వేళ తగిన జాగ్రత్తలు పాటించాలని పోలీసుల సూచిస్తున్నారు.

పోలీసుల సూచనలు..స్వగ్రామానికి వెళ్లేటప్పుడు విలువైన బంగారు, వెండి వస్తువులు, నగదు ఇంట్లో ఉంచొద్దు. వెంట తీసుకెళ్లడం లేదా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవడమే ఉత్తమం. ఇంటికి మోషన్ సెన్సర్, సెంట్రల్ లాక్ సిస్టమ్, సెక్యూరిటీ అలారం అమర్చుకోవాలి. ఇంట్లో లేనప్పుడు పాలప్యాకెట్లు, పేపర్లు తలుపు ముందు జమవ్వకుండా చూడటం మంచిది. ఇంటి బయట, లోపల కొన్ని లైట్లు ఆన్‌లో ఉంచుకోవాలి. ఇంట్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది. ఊరికి వెళ్లినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. చుట్టుపక్కల అనుమానాస్పదంగా తిరిగే వారిపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు ఫోన్?చేసి వెంటనే సమాచారమివ్వాలి. **పెట్రోలింగ్‌ను పెంచుతాం..** రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచుతాం. మీ పరిసరాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఎక్కువ రోజులు ఊరికి వెళ్లే వారు తప్పకుండా సమాచారం ఇచ్చినట్లయితే రాత్రి వేళల్లో ఆ ప్రాంతంలో పోలీసు సిబ్బంది పెట్రోలింగ్ చేస్తారు. ఎలాంటి విషయాలైనా పోలీసులకు సమాచారం ఇచ్చి నేరాల నియంత్రణకు సహకరించాలి'

**నాగరాజుగౌడ్, హయత్ నగర్ సీఐ**

# ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి

అమీర్ పేట,మేజర్ న్యూస్:బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానానికి సాధారణ భక్తులతో పాటు ప్రముఖుల తాకిడి పెరిగింది.దేవీ శరన్నవరాత్రుల పురస్కరించుకొని సినీ,రాజకీయ,వ్యాపార, క్రీడా ప్రముఖులు దేవస్థానం విచ్చేస్తూ ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటున్నారు.ఈ క్రమంలో ప్రముఖ నటుడు,హిందూపూర్ శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి ఎల్లమ్మ దేవస్థానానికి సోమవారం విచ్చేశారు.ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ కొత్తపల్లి సాయిబాబా గౌడ్,సూపరింటిండెంట్ హైమవతి వారికి స్వాగతం పలికారు.ఆలయ విశిష్టతను వివరించిన అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలను అర్చకుల సమక్షంలో జరిపించారు.ప్రధాన అర్చకులు అనిల్ కుమార్,రంగాచార్యులు వసుంధర దేవికి తీర్థప్రసాదాలతో పాటు అమ్మవారి ఆశీర్వచనాలను అందించారు. కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి మాజీ సభ్యుడు,బిఆర్ఎస్ అమీర్ పేట డివిజన్ అధ్యక్షుడు ఎం.హన్మంత రావు, పాలక



మండలి సభ్యులు పి.సురేశ్ వర్మ, దండోకర్ మహేశ్, కొత్తపల్లి శంకర్ గౌడ్, ఎం.శ్రీధర్ గౌడ్,ఉమారాణి,కొత్తపల్లి ప్రమోద్ గౌడ్,నాగరాజు,శ్రీహరి తదితరులున్నారు.

# అన్ని డివిజన్‌లలో బాక్స్ డ్రైన్లు, సీసీ రోడ్లు పనులు వేగవంతం చేయండి

- సమీక్ష సమావేశంలో అధికారులకు
- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీలలో అభి వృద్ధి పనులపై సోమవారం స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అన్ని డివిజన్లలోని బాక్స్ డ్రైన్లు, సీసీ రోడ్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధి పై చర్చించారు. ఆయా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదే శించారు. వినాయక నగర్ డివిజన్ పరిధిలో ని దీన్ దయాల్ నగర్ లో నీటి ప్రవాహానికి సమస్యగా మారిన నాలా సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే తెలియజేశారు. దీనిలో భాగంగా సంతోషీమాత దేవాలయం నుండి నాగదేవత టెంపుల్ వరకు (వయా దీన్ దయాల్ నగర్ మెయిన్ రోడ్ మీదుగా 1000 ఎంఎం డయా) ఆర్ సీసీ పైప్‌లైన్ పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, సంబంధిత అధికా రులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్, డీ.ఈ.ఈ లు మహేష్, లౌక్య, అసిస్టెంట్ ఇంజనీర్లు సత్య లక్ష్మి, మధురిమ, నవీన్ పాల్గొన్నారు

# మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో ఘనంగా బతుకమ్మ మహోత్సవం

హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణం సాంస్కృతిక వేదికగా మారిందని తెలంగాణ సాంప్రదాయం, ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను సోమవారం ఘనంగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి తన సొంత నిధులతో ఈ మహోత్సవానికి అద్భుతమైన ఏర్పాట్లు చేసి ఆడపడుచుల పండుగను మరింత వైభవోపేతం చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం పీఎస్ సీ ఐ మహేష్ గౌడ్, ఎస్ ఐ గిరీష్ కుమార్ వివిధ కాలనీల మహిళలు పాల్గొన్నారు.



## తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపం ఈ బతుకమ్మ పండుగ

### కావ్య కిషన్ రెడ్డి





సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ ఆత్మ గౌరవ బతుకమ్మ పండుగ సందర్భంగా మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు బౌద్ధనగర్ డివిజన్‌లో అశోక్ నగర్ లో బౌద్ధనగర్ డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా భక్తి శ్రద్ధలతో మహిళలు బతుకమ్మ ఆడడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి, సికింద్రాబాద్ ఎంపీ శ్రీ జి. కిషన్ రెడ్డి సతీమని కావ్యా కిషన్ రెడ్డి పాల్గొని ఆటపాటలతో సందడి చేసారు. ఆనాటి వీర నారిమణుల పోరాటాలకు సంఘీభావంగా ఈనాడు ఈ బతుకమ్మను జరుపుకోవడం జరుగుతుందని క్యావ కిషన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, బీజేపీ నాయకులు హన్మంతు ముదిరాజ్, రాజు సాగర్, ప్రకాష్ గౌడ్, వనమాల శ్రీనివాస్, శ్యామ్ రాజ్, శోభారాణి, మౌనిక రెడ్డి, మంగ, మాధవి, పద్మ, విజయ, వాణి, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి క్రిమినల్ కోర్ట్‌లోని పోక్సో ప్రత్యేక కోర్టు 12 అదనపు ఎమ్.ఎస్.జె కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా రాజశేఖర్ గౌడ్ నియామకం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: పోక్సో కోర్టు 12 అదనపు ఎమ్.ఎస్.జె కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన రాజశేఖర్ గౌడ్‌కు న్యాయవాదులు ఘనంగా అభినందనలు తెలిపారు. సోమవారం నాంపల్లి క్రిమినల్ కోర్టు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి బాలరాజ్ గౌడ్, మాజీ ఉపాధ్యక్షులు ఎస్. రామ్ చరణ్, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నాయకులు పట్లోల అశోక్ రెడ్డి, ఎమ్. శంకర్ ల తో పాటు బీజేపీ లీగల్ సెల్ నాయకులు గంపా వెంకటేశం, అమర్ గుప్తా ,న్యాయవాదులు రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు రాజశేఖర్ గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా న్యాయవాదులు ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం మాట్లాడిన రాజశేఖర్ గౌడ్, "నా మీద ఉంచిన నమ్మకానికి అనుగుణంగా బాధితులకి న్యాయం జరిగేలా కృషి చేస్తాను" అని స్పష్టం చేశారు.

## ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్:మౌలాలి డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ ఫేస్ 2 లో బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకను మహిళలతో ఆట పాటలతో ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు వగ్గు శ్రీదేవి, పద్మ, కవిత, యాదలక్ష్మి, భాగ్య లక్ష్మి, అరుణ, కవిత, పద్మ, సుమలత, దివ్య జ్యోతి, హారిక, పావని, స్రవంతి, లావణ్య, కృష్ణవేణి, వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# దాండియా నైట్స్ బతుకమ్మ ఉత్సవాలు

## దసరాకు మరింత శోభను తీసుకురానున్న వండర్ లా




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: వండర్ లా హైదరాబాద్ కుటుంబాలు స్నేహితులను ఒకచోట చేర్చడానికి రూపొందించిన సాంస్కృతి కఆకర్షణలు ఉత్సవ విందులు వినోదంతో సెప్టెంబర్ 20 నుండి అక్టోబర్ 5వరకు దసరా ఉత్సవాల సీజన్ ప్రకటించింది. ఈ ఉత్సవాల్లో బతుకమ్మ ఊరేగింపులు ఉత్సాహపరితమైన దాండియా నైట్స్, లైవ్ షోస్,ఫన్ గేమ్స్ పొడిగించిన పార్క్ సాయంత్రం సమయాన్ని అతిథులు ఆస్వాదించవచ్చు. వండర్లా ప్రత్యేక రైడ్స్ పులకరించే ఆకట్టుకునే అనుభవాలను ఈ వేడుకలకు జోడించాయి. అదనంగా వండర్ లా హైదరాబాద్ ఆన్లైన్ బుకింగ్ పై 500/-రూపాయల వరకు తగ్గింపు పండుగ ఆఫర్ను అందిస్తోంది. ఇది కుటుంబం స్నేహితులతో సంతోషభరితమైన రోజుగా గడపటానికి ఉత్తమ అవకాశం. ఈ సీజన్ లో ప్రధాన ఆకర్షణ సెప్టెంబర్ 27,28న జరగనున్న దాండియా ఈవెంట్ ం నైట్ పార్క్. ఈ ప్రత్యేక ఫెస్టివల్ సీజన్ కోసం పార్కును ఉత్సాహభరిత వాతావరణంతో అలం కరించబడుతుంది. ఈ దాండియా నైట్ ఈవెంట్ లో ప్రముఖ డీజే
కిమ్ మనీ మ్యూజిక్ తో అతి థులను అల రిం చబో తున్నారు. అదనంగా ఈవెంట్ సమయంలో సాయంత్రం 6:00 నుంచి రాత్రి 10:00 వరకు అన్ని ల్యాండ్ రైడ్స్ ఎంజాయ్ చెయ్యవచ్చు.
అదనంగా దసరా వేడుకలలో చేర్చబడ్డాయి:
బతుకమ్మ వేడుకలు ప్రొసెషన్ (సెప్టెంబర్ 20 అక్టోబర్1,5) లైవ్ షోస్, మ్యూజిక్ తెలంగాణ బతుకమ్మ యొక్క నిజమైన రూపును ప్రతిబింబించే ఉత్సాహభరిత ఊరేగింపు. ఫన్ గేమ్స్ ,అతిధులను ఆకట్టుకునే కార్యక్రమాలు (ప్రతిరోజు, మధ్యాహ్నం 3:00 -4:30 సాయంత్రం 6:00 బి 6:30) వేవ్ పూల్ ప్రధాన వేదిక దగ్గర ఎంజాయ్ చేయవచ్చు.
స్ట్రీట్ ఫుడ్ ఫెస్ట్ స్పెషల్ దసరా బఫెట్ లంచ్: పండుగ సీజన్ కోసం రూపొందించిన రుచికరమైన వంటకాలను ఆస్వాదించండి. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మిస్టర్ ధీరన్ చౌదరి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ వండర్లా హాలిడేస్ లిమిటెడ్ ఇలా అన్నారు దసరా అనేది ప్రజలకు ఆనందం వండర్లా హైదరాబాదులో తెలంగాణ సంప్రదాయ పండుగైన బతుకమ్మను దాండియా ఆటలతో పాటు మా ప్రపంచ స్థాయి ఆకర్షణలను మిళితం చేసే అందమైన అనుభవాన్ని మేము అందించబోతున్నాము. ఉత్సవాల తర్వాత చాలా కాలం పాటు గుర్తుంచుకునేట్టుగా కుటుంబాలు మరియు స్నేహితులు కలిసినట్టుగా ఆనందంగా గడిపే క్షణాలను సృష్టించబోతున్నాము.




https://bookings.wondrela.com లో ఆన్ లైన్ పోర్టల్ ద్వారా ముందుగానే వారి ఎంట్రీ టికెట్లను బుక్ చేసుకోవాలని వండర్ లా సందర్శకులను ప్రోత్సహిస్తుంది లేదా కస్టమర్లు పార్క్ కౌంటర్ల నుండి నేరుగా టికెట్లను కొనుగోలు చేయవచ్చు లేదా హైదరాబాద్ పార్క్ ను 08414676333 లేదాం91 9100063636 నంబర్లలో సంప్రదించవచ్చు. ఈ దసరా సందర్భంగా సంప్రదాయాన్ని ఉత్సాహంతో మిళితం చేస్తూ ప్రతిక్షణం పండుగ ఆనందంతో మరింత మధురమైన అనుభవం కోసం వండర్ లా హైదరాబాద్ లోకి అడుగుపెట్టండి.

వెంగళరావునగర్ శ్రీ రామాంజనేయ స్వామి ఆలయంలో

# ఘనంగా శరన్నవరాత్రి మహోత్సవములు ప్రారంభం

### ఈవో గుమ్మడిదళ్ల సుధాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు





వెంగళరావునగర్, మేజర్న్యూస్: వెంగళరావునగర్ ప్రధాన రహదారిలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి శ్రీ రామాంజనేయ స్వామి దేవస్థానంలో ఉన్న శ్రీశ్రీశ్రీ దుర్గా భవానీ అమ్మవారి ఆలయంలో సోమవారం దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారిని శ్రీ బాలా త్రిపురసుందరీ దేవి అలంకరణలో భక్తులు పూజించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం దేవాలయ కార్యనిర్వహణాధికారి గుమ్మడిదళ్ల సుధాకర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలతోపాటు దసరా ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# వనస్థలిలో ఘనంగా నేలపాటి రామారావు జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిదులు, నాయకులు, అభిమానులు
- ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ
- శాంతినికేతన్ అనాదాశ్రమంలో అన్నదానం





వనస్థలిపురం,మేజర్న్యూస్ఃహైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పుట్టిన రోజును పురస్కరించుకొని ఆయన వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన అనంతరం, వనస్థలిపురం గౌతమినగర్లోని శాంతినికేతన్ మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదానం చేశారు. అనంతరం అనాధ విధ్యార్థుల మధ్య పుట్టిన రోజు కేక్ చేసి విధ్యార్థులకు మిఠాయిలు తినిపించారు. సాయంత్రం వనస్థలిపురంలోని ఓ ప్రైవేట్ కాన్ఫరెన్స్ హాల్లో నేలపాటి అభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంపి, టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్, స్థానిక కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ విభాగాల కార్పోరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిదులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

# అపోలో డయాగ్నోస్టిక్స్ సిబ్బంది చొరవతో తప్పిన ప్రాణాపాయం

## - వృత్తి నిబద్ధతకు, శిక్షణకు ఇది నిదర్శనం

హైదరాబాద్, మేజర్ న్యూస్ : అంకితభావం, వృత్తి నిబద్ధతకు ఇది నిదర్శనం. నైపుణ్యం గల సిబ్బంది ఉన్నారనడానికి ఇది తార్కాణం. రోగుల భద్రతకు భరోసా ఇస్తూ సిబ్బంది చూపుతున్న శ్రద్ధకు ఇది ఓ ఉదాహరణ. రోగుల ఆరోగ్యం కాపాడే విషయంలో సిబ్బంది దృఢ సంకల్పానికి ఇది సజీవ సాక్ష్యం. వైద్య సేవలలో అపోలో చూపుతున్న సంకల్ప బలానికి ఇది ప్రతీక. అత్యవసర సమయంలో సరైన నిర్ణయం తీసుకునే సామర్థ్యం ఎంత ఉన్నతంగా ఉందో ఇది తెలియజేస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాదుకు చెందిన మెహతాప్ (43, పేరు మార్చబడింది) ప్రముఖ ఆటో బ్రాండ్లో పని చేస్తున్నారు. హోమ్ శాంపిల్ కలెక్షన్ కోసం అపోలో డయాగ్నోస్టిక్స్ అపాయింట్మెంట్ తీసుకున్నారు. అపోలో నుంచి రక్త నమూనా సేకరణ కర్త ఆయన ఇంటిని సందర్శించారు. ఆ సమయంలో ఆయనకు హృదయ స్పందన రేటు, రక్తపోటు అకస్మాత్తుగా తగ్గిపోవడం వల్ల ప్రారంభంలో తల తిరగడం వంటి లక్షణాలు కనిపించాయి. పరీక్ష ప్రక్రియను ప్రారంభించిన వెంటనే ఈ సంకేతాలను గుర్తించారు. తక్షణం చర్యలు తీసుకోకపోతే ప్రాణాపాయానికి దారితీసే అవకాశం ఉంది. ఇటీవలే బేసిక్ లైఫ్ సపోర్ట్ (బీఎల్ఎస్) సర్టిఫికేషన్ పొందిన ఆ రక్త నమూనా సేకర్త అవసరమైన ఫస్ట్ ఎయిడ్ సేవలు అందించారు. సమయానికి తీసుకున్న చర్యలతో ఆయన ఆరోగ్యం మెరుగుపడింది. అత్యవసర పరిస్థితిని నివారించింది. అనంతరం అపోలో అంబులెన్స్ లో తదుపరి చికిత్స కోసం హాస్పిటల్కు తరలించారు. ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని అపోలో డయాగ్నోస్టిక్స్ సుమారు వెయ్యి మందికి పైగా రక్త నమూనా సేకర్తలకు బేసిక్ లైఫ్ సపోర్ట్ సర్టిఫికేషన్ అందించారు. కచ్చితమైన నమూనా సేకరణలో శిక్షణ ఇచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడేందుకు సిద్ధంగా ఉండేలా తయారు చేశారు. రోగులతో నేరుగా పని చేసే సిబ్బందిని తయారు చేయడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగుగా చెప్పవచ్చు.
ఈ సందర్భంగా అపోలో హెల్త్ అండ్ లైఫ్స్టైల్ సీఈఓ శ్రీరామ్ అయ్యర్ మాట్లాడుతూ రోగుల భద్రతే మాకు అత్యంత ప్రాధాన్యత అంశమన్నారు. మెహతాప్ ఘటన.. మా రక్త నమూనా సేకర్తలకు బేసిక్ లైఫ్ సపోర్ట్ శిక్షణ ఇవ్వడం ఎంత విలువైనదో స్పష్టంగా అర్థం అయిందన్నారు. ముందుగా గుర్తించడం, సమయానికి చర్య తీసుకోవడం, సరైన సంసిద్ధతతో ఉండడం ఇవే మా రోగుల ఆరోగ్యాన్ని కాపాడటానికి ముఖ్యమైన అంశాలని విశ్వసిస్తున్నామన్నారు. జీవనశైలి ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న ఈ కాలంలో ఇది అత్యవసరం అన్నారు. బేసిక్ లైఫ్ సపోర్ట్ శిక్షణను ముందుగా అందించడం, డయాగ్నోస్టిక్ పరిశ్రమలో రోగుల సంరక్షణ, భద్రతకు కొత్త ప్రమాణాలను స్థాపించాలన్న అపోలో డయాగ్నోస్టిక్స్ విస్తృత లక్ష్యంలో భాగంగా ఉందన్నారు. ఇది సిబ్బందిని బలపరచడమే కాకుండా, సాధారణ పరీక్షలు చేయించుకుంటున్న రోగులకు తాము నిపుణుల చేతుల్లో ఉన్నామన్న నమ్మకాన్ని అందిస్తుందన్నారు. అపోలో డయాగ్నోస్టిక్స్ పరిధి దేశవ్యాప్తంగా 5,000కు పైగా టచ్పాయింట్లను కలిగి ఉందన్నారు. హోమ్ శాంపిల్ కలెక్షన్ కోసం అసాధారణమైన ఫ్లేబోటమిస్ట్ నెట్వర్క్ను కలిగి ఉందని తెలిపారు. చెన్నైలో పూర్తి ఆటోమేటెడ్ సదుపాయంగా రూపొందించిన 'డిజి-స్మార్ట్ సెంట్రల్ రిఫరెన్స్ ల్యాబొరేటరీ (సీఆర్ఎల్) ం జీఆర్ఎల్' ను కూడా కలిగి ఉందన్నారు. ఇది ఎటువంటి లోపాలు లేకుండా, వేగంగా డయాగ్నోస్టిక్స్ పరీక్షలను నిర్వహించేలా రూపొందించామని తెలిపారు. అపోలో డయాగ్నొస్టిక్స్ గురించిఅపోలో డయాగ్నోస్టిక్స్ 'ప్రతి ఒక్కరికి ఆరోగ్యం' అనే లక్ష్యంతో రూపుదిద్దుకుంది. ఇది అపోలో హాస్పిటల్స్ గ్రూప్కు ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్ జీవితాలను టచ్ చేయాలన్న లక్ష్యాన్ని ముందుకు నడిపిస్తోంది. ఉత్తమమైన ఆరోగ్య సేవలను వినియోగదారులకు మరింత దగ్గర చేయాలన్న కార్పొరేట్ సిద్ధాంతాన్ని అనుసరించి అపోలో డయాగ్నోస్టిక్స్ ప్రతి సంవత్సరం సుమారు రెండు కోట్లు డయాగ్నోస్టిక్స్ పరీక్షలను నిర్వహిస్తోంది. పెరుగుతున్న పేషెంట్ కేర్ సెంటర్ల నెట్వర్క్తో దేశవ్యాప్తంగా 2,000కు పైగా స్థానాల్లో సేవలు అందిస్తోంది. భారతదేశంలో 140 ప్రయోగశాలలకు విస్తరించిన అపోలో డయాగ్నోస్టిక్స్, అపోలో శ్రేష్ఠతకు గుర్తింపుగా కచ్చితమైన ఫలితాలను అందిస్తుంది. అన్ని భాగస్వాములకు సులభమైన, నమ్మదగిన అనుభవాన్ని అందిస్తోంది.

## నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఆదివారం నగరంలో కురిసిన భారీ వర్షానికి హయత్ నగర్ డివిజన్లోని బంజారా కాలనీ పూర్తిస్థాయిలో నీట మునగడంతో సోమవారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ తో కలిసి నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన మేరకు నగరంలో మరికొన్ని రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే సూచన ఉందని, కావున హయత్ నగర్ డివిజన్లోని లోతట్టు ప్రాంతాలను గుర్తించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ కి వివరించారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, డీ ఈ దామోదర్, హయత్ నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, నాయకులు జంజ్య నాయక్, వస్పరి వెంకటేష్, గోపాల్ నాయక్, శంకర్ నాయక్, బాలు నాయక్, అఖిల్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



# భూగర్భ సంపులతో .... సత్ఫలితం

**● ఖైరతాబాద్ కేసిపీ జంక్షన్ లో భారీ వర్షం ● జీహెచ్ఎంసీ నిర్మించిన భూ గర్భ సంపులతో నిమిషాల్లోనే వర్షపు నీటి కట్టడి. ● వేగంగా ట్రాఫిక్ క్లియర్**




హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): నగరంలో ఓ మోస్తారు వర్షం పడిందంటే చాలు జంక్షన్ లో, లోతట్టు ప్రదేశాల గుండా వెళ్ళే మార్గాలలో వరద నీరు భారీగా నిలిచి ట్రాఫిక్ ఇబ్బందులు నిత్యకృతం అయ్యేవి.గంటలకు కొద్దిగా ట్రాఫిక్ నిలిచిపోయేది నగరంలో ఇటీవల నిర్మించిన వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్స్ (భూ గర్భ సంపులు)తో ఈ బాధల నుంచి విముక్తి లభిస్తుంది. **భారీ వర్షం... నిమిషాల్లోనే వరద కట్టడి....** ఖైరతాబాద్ ప్రాంతంలో సోమవారం సాయంత్రం ఒక్క సారిగా 7.5 సెంటీమీటర్ల వర్షం కురిసింది. భారీ వర్షానికి కేసిపీ జంక్షన్ కూడలిలో పెద్ద మొత్తంలో నీరు నిలిచింది. ట్రాఫిక్ జామ్ అయ్యింది. సాధారణంగా ఇక్కడ ఈ స్థాయి వర్షం పడితే నీరు నిలిచి 3 గంటల పైగా ట్రాఫిక్ జామ్ అయ్యి ప్రజలు ఇబ్బంది పడేవారు.కేసిపీ జంక్షన్ వద్ద 3 లక్షల సామర్థ్యంగల, ఖైరతాబాద్ %=బూ% కార్యక్రమం వద్ద 7 లక్షల సామర్థ్యం, మొత్తం ఈ రెండు ప్రదేశాల్లో 10 లక్షల సామర్థ్యంగల రెండు హోల్డింగ్ స్ట్రక్చర్స్ (భూ గర్భ సంపులు) నిర్మాణం జీహెచ్ఎంసీ చేపట్టడంతో 20 నిమిషాల్లోనే లాగింగ్ అయిన వాటర్ క్లియర్ అయ్యింది. ట్రాఫిక్ సాధారణ స్థితికి వచ్చింది.**కేసిపీ జంక్షన్ కూడలినీ సందర్శించిన మేయర్.,.** కేసిపీ జంక్షన్ కూడలిలో వర్ష వల్ల భారీగా వరద నీరు నిలిచింది అన్న సమాచారం అందుకున్న వెంటనే జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కేసిపీ జంక్షన్ కూడలినీ సందర్శించారు. జీహెచ్ఎంసీ, హైడ్రా, ట్రాఫిక్ పోలీసులతో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి క్షేత్ర స్థాయిలో సమీక్షించారు. దగ్గరుండి వరదనీటినీ వేగంగా క్లియర్ అయ్యేలా చూసారు.బతుకమ్మ కుంట ప్రారంభోత్సవ ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలి:మేయర్ గద్వాల్ విజయలక్ష్మి. బతుకమ్మ కుంట ప్రారంభోత్సవ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలనీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జీహెచ్ఎంసీ ,హైడ్రా అధికారులకు సూచించారు. బతుకమ్మ కుంటను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో సోమవారం జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులతో కలిసి ఏర్పాట్లను జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఏర్పాట్ల పై అధికారులకు మేయర్ దిశా నిర్దేశం చేశారు.

## జ్యేల్లర్స్ దుకాణాల యాజమానులకు నిండా మోసగించిన ముగ్గురు ఘరానా నిందితులను అరెస్టు చేసిన నల్లకుంట పోలీసులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః బంగారు అభరణాలను తయారు చేసేందుకు పలు జ్యేల్లర్స్ దుకాణాల యాజమానులనుంచి బంగారంతోపాటు రా మెటిరియల్ను తీసుకుని, అనంతరం బంగారు అభరణాలకు మెరుగుపెట్టి,ఎంతో నమ్మకంతో తిరిగి బంగారు అభణాలకు మేకింగ్ వర్క్చేసి ఎంతో నమ్మకంతో అందజేసేవారు. ఎంతో నమ్మకంగా నటిస్తూ ఒక్కసారిగా ఆ దుకాణాల యాజమానులకు చెందిన బంగారు అభరణాల వస్తువులను తిరిగి అందజేయకుండా నిండా మోసగించి తప్పించుకుని తిరుగుతున్న ముగ్గురు ఘరానా మోసగాళ్ళను సోమవారం నల్లకుంట పోలీసులు అరెస్టుచేసి,వారివద్దనుంచి సుమారు 90లక్షల మేరకు నగదు,బంగారు అభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఉస్మానియా యూనివర్సిటీ డివిజన్ ఏ.సి.పి. జి. జగన్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....పశ్చిమ బెంగాల్కు చెందిన అబ్బాస్ అలీ (46),రజాఖ్ షేఖ్ (23),రమీజ్ షేఖ్ (24)లు ఒకే ప్రాంతానికి చెందిన వారు. ఈ ముగ్గురు మంచి తెలివిమంతులు కావడమేగాక,మేకింగ్ హ్యాండ్మేడ్ గోల్డ్ అర్నమెంట్లకు ఎంతో సిద్ధహస్తులు. వీరంతాకల్సి బంగారు దుకాణం యాజమానులనుంచి బంగారు తీసుకుని బంగారు అభరణాలకు మేకింగ్ చేసి,తిరిగి యాజమానులకు అప్పగించేవారు. ప్రారంభంలో ఎంతో నమ్మకంతో బంగారు దుకాణాల యాజమానులతో ఉంటూ, ఆకస్మాత్తుగా ఈ ముగ్గురు బంగారు దుకాణాల యాజమానులనుంచి తీసుకున్న బంగారంకు హ్యాండ్ మేకింగ్ అభరణాలను చేసి తిరిగి ఇవ్వకపోవడంతో, ఒక్కసారిగా బంగారు షాపుల యాజమానులు




నల్లకుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నల్లకుంట ఇన్స్పెక్టర్ మారుతి ప్రసాద్ వెంటనే స్పందించి, జ్యేల్లర్స్ షాపు యాజమానులకు నిండా మోసగించిన నిందితులను పట్టుకోడానికి అదనపు ఇన్స్పెక్టర్ ఏ. రాములు పి.ఎస్. కానిస్టేబుళ్ళ టీమ్ ఎం. రాజు, శివం వినోద్కుమార్,ఎన్. సాయి కిరన్, ఏ. సందీప్లతో ప్రత్యేకంగా టీమ్ను రంగంలోకి దింపి,తప్పించుకుని తిరుగుతున్న ఈ ముగ్గురు ఘరానా నిందితులను పట్టుకోడానికి తీవ్రంగా గాలిస్తుండగా, తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారంమేరకు ఈ ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు ఏ.సి.పి. తెలిపారు. ఈ కేసును ఈస్ట్ జోన్ డి.సి.పి. బాలస్వామి ఆదేశాలమేరకు ఈకేసును ఛేధించినట్లు ఏ.సి.పి. తెలిపారు. కేసు నమోదు చేసుకుని నల్లకుంట పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

## ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గ్రూప్ -1 అభ్యర్థుల పక్షాన ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన అశోక్





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః గ్రూప్-1 పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణులైన వారికి తగిన న్యాయం చేయాలని,ఖాళీగానున్న ఉద్యోగాలకు వెంటనే జాబ్ క్యాలండర్ను ప్రకటించి, నోటిఫికేషన్ను జారీ చేయాలంటూ వారి పక్షాన మద్ధతుగా నిలిచిన ఆశోక్ సార్ ఆమరణ నిరాహార దీక్షను చేపట్టగా, ఆయన ఆరోగ్య పరిస్థితి కాస్త విషమంగా తయారు కావడంతో, ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు ఆయనను సోమవారం ఉదయం ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చి,అక్కడి డాక్టర్లు తగిన వైద్య చికిత్స అందిస్తున్నారు. ఆశోక్ సార్ను ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు తెలుసుకున్న గ్రూప్-1 అభ్యర్థులు సుమారు 20 మంది వరకు తరలివచ్చి, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో, ఒక్కసారిగా ఆసుపత్రి ప్రధాన గేట్వద్ద కాస్త ఘర్షణ వాతావరణం నెలకుంది. సకాలంలో ఆఫ్జల్గంజ్ ఇన్స్పెక్టర్ సునావత్ రవి తమ పోలీసు సిబ్బందితోకల్సి రంగంలోకి దిగి, నినాదాలు చేస్తున్న అభ్యర్థులను ఎంత సముదాయించిన వారు ఆగ్రహంతోనే ఊగిపోతూ, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్థానిక పోలీసులకు వ్యతిరేకంగా గట్టిగా నినాదాలు చేయడంతో, ఒక్కసారిగా అభ్యర్థులకు,పోలీసులకుమధ్య కాస్త ఘర్షణ వాతావరణం నెలకుంది. చిట్టచివరికి ఇన్స్పెక్టర్ సునావత్ రవి ఆందోళనకు దిగిన అభ్యర్థులకు సముదాయించి, వారిని అక్కడినుంచి స్వచ్ఛంధంగా వెళ్ళిపోయేవిధంగా తనవంతు ప్రయత్నం చేశారు. అయినప్పటికి, తిరిగి మరికొందరు అభ్యర్థులు ఉస్మానియా ఆసుపత్రి ప్రధాన గేట్వద్దనే మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు తమ ఆవేదనను,రాష్ట్ర ప్రభుత్వంమీదనున్న కోపాన్ని వెళ్ళదీశారు. ఈ సందర్భంగా ఉస్మానియా ఓ.పి.లోని వార్డు నెం.116లో వైద్య చికిత్స పొందుతున్న ఆశోక్ సార్ను "మేజర్న్యూస్" కల్సినప్పుడు ఆయన తన కాంగ్రెస్ ప్రభుత్వంమీద దుమ్మెత్తిపోశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి ఖాళీగానున్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్నారని,గ్రూప్ -1 అభ్యర్థులకు కూడా తీవ్ర అన్యాయం చేస్తున్నారని, ఆయన హాయంలో ఉద్యోగాల నోటిఫికేషన్ వస్తుందనే నమ్మకం లేదని, తాను ఆమరణ నిరాహార దీక్షను చేపడితే, తనను బలవంతంగా పోలీసులు నిరాహార దీక్షను భంగపరిచి, ఉస్మానియా ఆసుపత్రికి తరలించారని, అభ్యర్థులు, నిరుద్యోగులు అన్ని జిల్లాల్లో ఖాళీగానున్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలంటూ నిరసన ప్రదర్శనలను నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పాలని ఆయన మీడియాద్వారా తన సందేశాన్ని పంపారు.

## మధురానగర్, వెంగళరావునగర్ రోడ్డు పనులు ప్రారంభం

**రూ.28 లక్షలతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణం**

**పనులను ప్రారంభించిన కార్పొరేటర్ దేదీప్య**



వెంగళరావునగర్, మేజర్న్యూస్: మధురానగర్, వెంగళరావునగర్ మధ్య ఉన్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ దేదీప్య సోమవారం ప్రారంభించారు. మొత్తం 28 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ రోడ్డు నిర్మాణంతో స్థానికులకు ప్రధాన రోడ్డు సమస్య తీరనుంది. సోమవారం నాటి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి ఉపాధ్యక్షులు మనోహర్రావు, ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు, వెంగళరావునగర్ కాలనీ అధ్యక్షులు చిలకల వెంకటేశ్వరరావు, నర్సింగరావు, పార్టీ నాయకులు విజయ్ ముదిరాజ్, పూజారి బాల్రాజు, కృష్ణ, ఆదిత్య, బాలు రజక, పవన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు న్యాయం జరిగేలా కృషి చేస్తాం : కూన శ్రీశైలం గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఇంచార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులను కలిసి నిరాశ్రయులైన ప్రజలకు న్యాయం జరిగేల కృషిచేస్తానని కూన శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్ లో బాలయ్య నగర్, గాలిపోచమ్మ బస్తీ, అబిద్ బస్తీ, నర్సింహ బస్తీ, శివపురం, మిథులానగర్లో నిన్న హైడ్రా అక్రమకట్టడాలను కూల్చివేసిన అనంతరం నిరాశ్రయులైన ప్రజలు సోమవారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్దకు వచ్చి వారి ఆవేదనను వ్యక్తంచేస్తూ, న్యాయం చెయ్యాలని కోరడం జరిగింది. కూన శ్రీశైలం గౌడ్ నిరాశ్రయులైన ప్రజల ఆవేదన చూసి చాలా చింతించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాలకులు, నాయకులు అమాయకపు ప్రజలను ఆసరాగా తీసుకోని అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమి అంటే ప్రజలందరిదీ అనే ఆలోచనను మర్చిపోయి భూ కబ్జాదారులతో భుజాలు కలిపి పేద ప్రజలకు అన్యాయం చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, స్థానిక ప్రజలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భవానీ ఎన్క్లేవ్లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

**ఆట, పాటలతో సందడి చేసిన కాలనీ మహిళలు**



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని భవానీ ఎన్క్లేవ్ కాలనీలో బతుకమ్మ వేడుకలు సంబురంగా జరిగాయి. ఆదివారం సాయంత్రం కాలనీలోని మహిళలు పెద్ద ఎత్తున కాలనీ చౌరస్తాలోకి బతుకమ్మలతో వచ్చి ఆట, పాటలతో సంబురాలు చేసుకున్నారు. పూలను పూజించి, ప్రకృతిని ఆరాదించే తెలంగాణ ఆడబిడ్డల పూల పండుగ మన బతుకమ్మ వేడుక మా భవానీ ఎన్క్లేవ్లో ఘనంగా జరుపుకున్నామని ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు ప్రశాంత్ తెలిపారు. కాలనీలో సంస్కృతి, సంప్రదాయాల పండుగలతో పాటు, జాతీయ పండుగలను కూడా కాలనీ వాసులమంతా కలిసి కట్టుగా జరుపుకుంటామని తెలిపారు.

# బిఎన్‌రెడ్డినగర్ శివారు ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

- భారీ స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మించాలి
- అధికారులు యుద్ధ ప్రాతిపాదికన చర్యలు చేపట్టాలి
- జోనల్ కమీషనర్‌తో కలిసి ముంపు కాలనీలలో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి శివారు ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి డిమాండ్‌చేశారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో వినూత్న కాలనీ, గాంధీనగర్ సౌత్, అఖిలాండేశ్వరినగర్, స్నేహమయినగర్, పి.వి.ఆర్ కాలనీ, గాయత్రినగర్, పరిసర కాలనీలు ముంపుకు గురైన నేపథ్యంలో సోమవారం ఆయన ఆయా కాలనీలలో పర్యటించి సిబ్బందితో సహాయక కార్యక్రమాలు చేయించారు. శివారు కాలనీలలో నెలకొన్న వరద ముంపు సమస్యను జోనల్ కమీషనర్‌కు వివరించి వారిని పిలిపించి కాలనీలలో తిప్పి సమస్యను స్వయంగా చూపించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ లచ్చిరెడ్డి గుర్రంగూడ అటవీ ప్రాంతం నుంచి భారీ వరద రావడంతో అడ్డుగా ఉన్న కట్ట తెగి వినూత్న కాలనీ గుండా వరద నీరు ప్రవేశించిందని వివరించారు. తద్వారా వినూత్న నగర్, గాంధీనగర్ సౌత్, అఖిలాండేశ్వరినగర్, స్నేహమయినగర్, పివిఆర్‌కాలనీ, పద్మావతీ కాలనీలు నీట మునిగాయన్నారు. సమస్య శాశ్వత పరిష్కారం చేయాలని జోనల్ కమీషనర్‌కు వివరించారు. భారీ స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణం ద్వారా వరదను అరికట్టవచ్చని తెలిపారు. వినూత్ననగర్ కాలనీలో ప్రారంభించి కింద ఉన్న కాలనీల మీదుగా సామనగర్ వరకు స్ట్రోమ్ వాటర్ డ్రైన్ తీసుకెళ్లి అక్కడ కలపాలని సూచించారు. సుమారుగా 8 కోట్ల రూపాయల వరకు ఖర్చు అవుతుందని అట్టి నిధులను వెంటనే మంజూరు చేయించాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. సమస్య తీవ్రతను గుర్తించి అధికారులు నిర్లక్ష్యం వీడాలనికోరారు. లోతట్టు కాలనీలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాము ఎప్పుడు వెన్నంటే ఉంటామని కార్పోరేటర్ భరోసా ఇచ్చారు. తాత్కాలిక సహాయ చర్యలు కొనసాగుతాయని తెలిపారు. హైడ్రా సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. కార్పోరేటర్ సూచనతో స్పందించిన జోనల్ కమీషనర్ స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని కార్పోరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ఇ అశోక్‌రెడ్డి, డిఇ దామోదర్‌రావు, ఎఇ కార్తీక్, జలమండలి మేనేజర్ సరివెన్నెల, ఇరిగేషన్ విభాగం ఎఇ సతీష్‌కుమార్, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ దేవి ఆలయంలో ప్రారంభమైన శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ దేవి ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం అమ్మ వారిని చిలక పచ్చ రంగు చీరతో అలంకరించారు. ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు అమ్మ వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిస్తుందని, ఆలయంలో ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటి పౌండర్ చైర్మన్ వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఉత్సవాలలో భాగంగా 26వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం ఉంటుందని, 30వ తేదీన చండీ హోమం, సాయంత్రం సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 2వ తేదీన సాయంత్రం శమీపూజ కార్యక్రమం జరుగుతుందని ఈ సందర్భంగా వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# కేబుల్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరిలో కేబుల్ ఆపరేటర్ లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం గౌతంనగర్ డివిజన్‌లోని గోపాల్ నగర్‌లో మల్కాజిగిరి కేబుల్ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేబుల్ ఆపరేటర్లు తాము ఎదు ర్కొంటున్న వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. దీనికి స్పందిం చిన ఎమ్మెల్యే మాట్లాడుతూ...సంబంధిత అధికారులతో తక్షణమే మాట్లాడి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటా నని హామీ ఇచ్చారు. స్థానిక కేబుల్ సేవల నిరంతర ప్రబలతకు తమ పూర్తి సహకారా న్ని అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి కేబుల్ ఆపరేట ర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు శ్యామ్ తో పాటు పలువురు కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# ప్రశాంత్‌నగర్ శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో ఘనంగా ప్రారంభమైన శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలు

## మొదటి రోజు బాల త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మ వారు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ప్రశాంత్‌నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మొదటి రోజు అమ్మ వారు శ్రీ బాల త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలలో భాగంగా బ్రహ్మ కలశ స్థాపన, మండపారాధన, నవగ్రహ, అష్ట దిక్పాలక, పంచలోక పాలకులు, ఆవాహన పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవి ఉత్సవ మూర్తికి శుద్ధోదక స్నానం పంచామృతం అభిషేకం, అలంకరణ, కుంకుమార్చన, నైవేద్యం, హారతి కార్యక్రమాలు విశేషంగా హాజరైన భక్తుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరిగాయని ఆలయ కమిటి చైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి, ప్రధాన కార్యదర్శి పిన్నింటి పద్మారెడ్డిలు తెలిపారు.

# తెలంగాణ వారసత్వ శాఖ డైరెక్టర్‌గా ప్రొ.అర్జున్‌రావు కుతాడి నియమాకం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ వారసత్వ శాఖ డైరెక్టర్‌గా ప్రొ. అర్జున్‌రావు కుతాడి నియమితులయ్యారు. ప్రొ. అర్జున్‌రావు గత 40 సంవత్సరాలుగా ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా సేవలు అందించారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఆయనను వారసత్వ శాఖ డైరెక్టర్‌గా నియమించారు. ఆయనను డైరెక్టర్‌గా నియమించడంపట్ల చరిత్రకారులు, పరిశోధక విద్యార్థిని,విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తంచేశారు. వారసత్వ శాఖ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అర్జున్‌రావు సోమవారం నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లోని తెలంగాణ పురావస్తు మ్యూజియంను సందర్శించి, మ్యూజియాన్ని మరింత అభివృద్ధిపథంలోకిక తీసుకోవల్సిన అవసరం ఉందన్నారు. సందర్శకులు అధిక సంఖ్యలో మ్యూజియాన్ని తిలకించేవిధంగా వివిధ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు నాగరాజు,నర్సింగ్,అసిస్టెంట్ డైరెక్టర్లు మల్లు, గంగాదేవి,సిబ్బంది పాల్గొని నూతన డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రొ. అర్జున్‌రావును ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి, శుభకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ

## అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని, ప్రకృతినే దైవంగా పూజించే గొప్ప పూల పండుగ బతుకమ్మ పండుగ అని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం అన్నారు. ఆదివారం రవీంద్రభార తిలో ప్రారంభమైన బతుకమ్మ ఆట పాట ఉత్సవ కార్యక్రమంలో మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం, ప్రధాన కార్యదర్శి సుంకోజు లింగాచారి, ప్రచార కార్యదర్శి కొల్లోజు సురేష్‌చారి, ముఖ్య సలహాదారు కనపర్తి లక్ష్మణాచారిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్నాదం మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగను ఆట, పాటలతో ఆనందోత్సవాల నడుమ ఘనంగా జరుపుకోవాలని, ప్రజల జీవితాల్లో బతుకమ్మ పండుగ వెలుగులు నింపాలని ఆయన కోరారు.

# దాండియా కార్యక్రమాలలో ముస్లింలను అనుమతించకూడదు

## నిబంధనలు ఉల్లంఘిస్తే అడ్డుకుంటాం

## వి.హెచ్.పి జాతీయ అధికార ప్రతినిధి రావినూతుల శశిదర్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదసరా పండుగ సందర్భంగా నవరాత్రులలో నిర్వహించే దాండియా కార్యక్రమాలలో ముస్లిం యువకులు పాల్గొనకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఇలాంటి కార్యక్రమాలను విహెచ్‌పి అడ్డుకుంటుందని విశ్వ హిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతుల శశిధర్ హెచ్చరించారు. ప్రైవేట్ సంస్థలు నిర్వహించే దాండియా కార్యక్రమాలలో విధిగా నిబంధనలు పాటించాలన్నారు. దాండియా అనేది హిందువుల సాంస్కృతిక ఉత్సవమని, విధిగా దుర్గామాత చిత్రపటం పెట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. హిందువులకు మాత్రమే అనుమతించాలని, దాండియాలో పాల్గొనే వారు విధిగా కుంకుమ తిలకం ధరించాలని, ప్రభుత్వం జారీ చేసిన ఫోటో ఐడి ద్వారానే లోనికి అనుమతించాలని సూచించారు. మహిళల రక్షణ కోసం పోలీసులు తగు చర్యలు చేపట్టాలని, ప్రత్యేకంగా షీ టీమ్ ఏర్పాటుచేయాలన్నారు. ఈ మేరకు మాత్రమే దాండియా కార్యక్రమాలకు పోలీసులు అనుమతించాలని ప్రైవేట్ నిర్వాహకులు తమ ఇష్టా రాజ్యంగా కార్యక్రమాలు నిర్వహించి హిందూ యువతుల జీవితాలతో ఆటలాడితే విహెచ్‌పి తగిన బుద్ధి చెబుతుందని, దానికి నిర్వాహకులదే బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విహెచ్‌పి రాష్ట్ర కమిటి సభ్యులు రమణ, కళ్లెం రాజేందర్‌రెడ్డి, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా దేవీ నవరాత్రులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో, శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, శ్రీ రామాంజనేయ యువజన సంఘం చైర్మన్ కె.యం.ప్రతాప్ కుటుంబ సమేతంగా విచ్చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కె.యం.ప్రతాప్ మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు, దసరా ఉత్సవాలను శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని అన్నారు. అమ్మవారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలలందరిని చల్లగా చూడాలని, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలిగించాలని వేడుకున్నారు. అమ్మవారి పూజా కార్యక్రమాలకు విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు బూడిద రఘురాములు గౌడ్, కూన అశోక్ గౌడ్, శాతూరు మహేష్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్, ఠాకూర్ విజయేందర్ సింగ్, నార్ల కంటి శ్యామ్ కుర్మా, నక్క నాగరాజ్, సునీల్, నక్క ఫణీంద్ర రాజు, అఖిల్, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల మధుసూదనాచార్యులు, తిరుమల కృష్ణ చైతన్య, తిరుమల రామానుజాచార్యులు కుత్బుల్లాపూర్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల పాశుపత చండీ హెూమంలో పాల్గొన్న కొలను శ్రీనివాసరెడ్డి దంపతులు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ లో వెలసిన పురాతనమైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు బాల పాశుపతి చండీ హెూమం ఘనంగా నిర్వహించారు. ఈ హెూమంలో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, వారి ధర్మపత్ని కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి అలాగే లీడర్ కొలన్ నరసింహారెడ్డి వారి ధర్మపత్ని పద్మమ్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విజయదశమి మహెూత్సవం మొట్టమొదటి రోజున బాలా త్రిపుర సుందరిగా అమ్మవారికిగా అమ్మవారి భక్తులకు దర్శనమిచ్చి అనుగ్రహించారన్నారు. బాలా త్రిపుర సుందరిగా అమ్మవారు చిన్నపిల్లలందరినీ కూడా కాపాడబడాలని కోరారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఓ పక్కన ప్రసాదాలతో, మంగళ తోరణాలు, వాయిద్యాలతో అమ్మవారి యొక్క విజయదశమి మహెూత్సవం అంగరంగ వైభవోపేతంగా ప్రారంభమయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రారెడ్డి, మాజీ కార్పొరేటర్ మేకల వెంకటేష్ వారి



ధర్మపత్ని లక్ష్మి, బొర్రా అశోక్, కొలన్ మాణిక్ రెడ్డి, పంగా శ్రీనివాసరావు, నిజాంపేట్ గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యాయవాదులకు రక్షణ చట్టాల ఏర్పాటుకై ఉద్యమిస్థాం

## లాయర్స్ ఫోరం అధ్యక్షుడు, హై కోర్టు న్యాయవాది నర్రి స్వామి




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃన్యాయ వాదులకు రక్షణ చట్టాలు ఏర్పాటు కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బార్ అసోసియేషన్స్ తిరుగుతూ న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఏర్పాటు కోసమై ఉద్యమించడం కోసం చైతన్య పరుస్థామని లాయర్స్ ఫోరం అధ్యక్షుడు, హై కోర్టు న్యాయవాది నర్రి స్వామి అన్నారు. రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికలలో న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేసి వారిని ఎన్నుకోవాలని తెలిపారు. సోమవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన కోర్టు ఆవరణలో భువనగిరి అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్, సీనియర్ న్యాయవాదులతో కలిసి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, న్యాయవాది నర్రి స్వామి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భువనగిరి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జూకంటి రవీందర్, సీనియర్ న్యాయవాదులు రవీందర్ రెడ్డి, నరసింహారెడ్డి, చేకూరి ఐలయ్య, ఏరా రేణుక, నరహరి, మహేందర్, వెంకటయ్య, జూనియర్ న్యాయవాదులు బాలరాజ్, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు జలమయమైన బిఎన్రెడ్డినగర్ శివారు కాలనీలు

## అధికారుల నిర్లక్ష్యంతో శాతవాహననగర్ కాలనీ ఇండ్లలోకి వరద నీరు

### సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్న కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు నందిరాజు లక్ష్మినారాయణ, నాగేశ్వర్రావు

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃకురుస్తున్న భారీ వర్షాల మూలంగా బిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శివారు కాలనీలు జలమయంగా మారాయి. పై కాలనీల నుంచి వచ్చే వరద నీరు కాలనీలలోని ఇండ్లలోకి చేరి కాలనీల వాసులు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. అందులో భాగంగా డివిజన్ పరిధిలోని శాతవాహననగర్ కాలనీ కూడా జలమయమయిందని కాలనీ అధ్యక్షులు నందిరాజు లక్ష్మినారాయణ తెలిపారు. విజయపురి కాలనీ సాయిబాబా గుడి వద్ద అస్తవ్యస్తంగా వేసిన సిమెంటు రోడ్డు దాదాపు భూమి నుండి రెండు ఫీట్లు పైకి లేపి వేయడం వల్ల రోడ్డుకు ఆనుకున్న ఇండ్లు రెండు ఫీట్ల లోతుగా అవటమే కాకుండా అసంపూర్తిగా రోడ్డు వేయటం వల్ల వర్షపు నీరు ఎటు పోయే దారిలేక శాతవాహననగర్ కాలనీ లోనికి ప్రవేశించి కాలనీని జలమయం చేస్తుందని ఆయన వివరించారు. కాలనీ పెద్దలు ఈవిషయంపై జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను కలిసి విన్నవించగా రోడ్లు వేయాలని



కమీషనర్ జిహెచ్ఎమ్సికి దాదాపు జనవరి నెలలో ఆదేశాలు ఇచ్చారు. కాలనీ వారు మరల జిహెచ్ఎమ్సి జోనల్ కమీషనర్ పాటిల్ను కలిసి సమస్యను తెలిపినా తరువాత చూద్దాంలే అని చెప్పి ఇప్పటికీ రోడ్లు వేయలేదని నందిరాజు తెలిపారు. సాక్షాత్తు జిల్లా మంత్రి సిఫార్సు లెటర్కే దిక్కు లేకపోతె ఇక సామాన్య మానవుడి సమస్యలు ఎవరు పరిష్కరిస్తారని కాలనీ వాసులు వాపోతున్నారని, హయత్నగర్ సర్కిల్, జోనల్ కమీషనర్ రోడ్ల విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో త్వరలో జిల్లా మంత్రిని కలిసి సమస్య పరిష్కారం కోసం వినతిపత్రం అందజేయడంతో పాటు తమ ఆవేదనను వ్యక్తం చేస్తామని శాతవాహననగర్ కాలనీ అధ్యక్షులు నందిరాజు లక్ష్మినారాయణ, కార్యదర్శి నాగేశ్వర్రావులు తెలిపారు.

# కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలురైతులకు అందుబాటులో యూరియా జిల్లా వ్యవసాయ అధికారిణి ఉషా



ఆమనగల్లు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22) : రైతులకు సరిపడ యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిని ఉషా అన్నారు.సోమవారం పట్టణ కేంద్రంలోని సింగల్ విండో, ఆగ్రోస్ ఎరువుల దుకాణాలను ఏడిఏ శోభారాణి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు యూరియా నిలువలు దస్త్రాలను పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా అవసరాల మేరకు అందించాలని సూచించారు. కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బందుల గురి చేయవద్దని స్థానిక అధికారులు యూరియా నిల్వలను పరిశీలన చేయాలని అన్నారు. ఆమనగల్లు మండలానికి 40 టన్నులు యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలోని కడ్తాల్, తలకొండపల్లి ,మాడుగుల మండలాల్లో ప్రతి మండలానికి 50 టన్నుల చొప్పున యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందవద్దు సాగుకు అనుగుణంగా యూరియా సరఫరా సకాలంలో చేపట్టడం జరుగుతుందని, రైతులు అవసరం మేరకే కొనుగోలు చేయాలని ఆమె సూచించారు. ప్రభుత్వం గత పది రోజుల నుంచి రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు చేప ట్టింది కాబట్టి రైతులు ఎవ్వరు ఆందోళన చెందవద్దని కోరారు. ఈ కార్య క్రమంలో ఏవో కవిత ఏఈవోలు శ్రీకాంత్ రెడ్డి, మీనాక్షి, గాయత్రి, డీలర్లు పాల్గొన్నారు.

# సమస్యలను త్వరగా పరిష్కరించండి

## – తాసీల్దార్ రాజేందర్రెడ్డిని కోరిన కాంగ్రెస్ నాయకులు



కేశంపేట, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 22): కేశంపేట మండలంలోని రెవెన్యూ, రేషన్కార్డుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం తాసీల్దార్ రాజేందర్రెడ్డిని కోరారు. సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతున్న కారణంగా మండల రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యలకు తొందగా పరిష్కరించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీధర్రెడ్డి, గిరియాదవ్, కరుణాకర్రెడ్డి, పర్వతాలు, హరీష్రెడ్డి తదితరులున్నారు.

# దేవాలయానికి నక్షత్ర హారతి అందజేత



కొందుర్గు, మేజర్న్యూస్(సెప్టెంబర్ 22): మండల కేంద్రంలోని శ్రీ పంచలింగేశ్వర స్వామి దేవాలయానికి సోమవారం మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్, శివజ్యోతి దంపతులు నక్షత్ర హరతిని అందజేశారు. దేవాలయ పూజారి రవి కుమార్కు నక్షత్ర హరతిని గ్రామస్థుల సమక్షంలో అందజేశారు. కార్యక్రమంలో పటేల్ వీరన్న, శివానందం, జంగం బుచ్చిలింగం, పటేల్ ప్రవీణ్, మల్లేష్, కొండ మల్లేష్, తమ్మళి సుధాకర్, బస్వరాజ్, గొంగళ్ల సంజీవ్కుమార్, యాదయ్య, బసప్ప తదితరులు పాల్గొన్నారు.